# వాస్తవం

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

డెయిలీ.కామ్

శుక్రవారం 26.12.2025

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)



మానసాని కృష్ణా రెడ్డి

వాస్తవం డిజిటల్ మీడియా ప్రధాన సంపాదకులు

ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్




చదవండి..చదివించండి

నిఖార్సయిన పత్రిక

9618616110

8074124190


జీవో నంబర్ 252ను మార్చాల్సిందే

జీవోతో 10వేల మందికి అన్యాయం

పోరాటానికి జర్నలిస్టు సంఘాలు సిద్ధం

## జర్నలిస్టుల మధ్య విభజన తగదు

జర్నలిస్టుల ఆశలపై నీళ్లు చల్లేలా, ఒక్క జీవోతో 10 వేల మంది అక్రిడిటేషన్లకు కోత విధించేలా తీసుకువచ్చిన జీవో నంబర్ 252ను తక్షణమే సవరించాలని జర్నలిస్ట్ సంఘాలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నాయి. ప్రభుత్వం నూతన అక్రిడిటేషన్ల జారీ కోసం ఇచ్చిన జీవో నంబర్ 252లోని నిబంధనలతో జర్నలిస్టు సమాజానికి తీరని నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రెండేండ్లుగా కొత్త అక్రిడిటేషన్లు మంజూరు చేయకుండా, ఇప్పుడు అడ్డగోలుగా ఉత్తర్వులు ఇవ్వడం దారుణమని జర్నలిస్టు సంఘాలు మండిపడుతున్నాయి.. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండే జర్నలిస్టుల మధ్య విభజన చేసి, విభేధా లకు తావిచ్చేలా నిబంధనలను జీవోలో పొందుపరిచింది. జర్నలిజానికి రెండు కళ్లలాంటి డెస్క్, ఫీల్డ్ జర్నలిస్టులుగా విభజన చేయడం సరికాదనే అభిప్రాయం జర్నలిస్టు వర్గాల్లో వ్యక్తమవుతోంది.

5




## సీఎంవో నుంచి జయేశ్‌రంజన్ అవుట్

ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఉద్వాసన

మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ విభాగానికి బదిలీ

రాష్ట్రంలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు



రాష్ట్రంలో మరోమారు ఐఏఎస్ అధికారులు భారీగా బదిలీ అయ్యారు. ఈ మేరకు గురువారం రాత్రి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. తాజా బదిలీల్లో సీనియర్ ఐఏఎస్ అధికారి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న జయేశ్ రంజన్‌ను సీఎంవోనుంచి ఉద్వాసన పలికారు. మెట్రోపాలిటన్ ఏరియా స్పెషల్ చీఫ్‌సెక్రటరీగా జయేశ్ రంజన్‌ను నియమించారు. ఆయన పర్యాటక శాఖ స్పెషల్ సీఎస్‌గా కూడా కొనసాగనున్నారు.

4

## ఇద్దరు మంత్రుల

# వేలకోట్ల అక్రమార్జన

### వారిపై కేంద్ర దర్యాప్తు సంస్థ నిఘా

- ఆ ఇద్దరు మంత్రులకు జైలు తప్పదు
- కేంద్ర మంత్రి బండి సంచలన ఆరోపణ



- కేసీఆర్ మీద రేవంత్ భాష సరైంది కాదు
- తెలంగాణాకు పట్టిన పెద్ద శని కేసీఆర్ కుటుంబమే
- కాబట్టే ప్రజలు ఫామ్‌హౌస్‌కు పరిమితం చేశారు

రాష్ట్రంలో ఇద్దరు మంత్రులు వేల కోట్ల అక్రమ ఆస్తులు కూడబెట్టుకుంటున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. వారిపై ఇప్పటికే కేంద్ర దర్యాప్తు సంస్థల నిఘా ఉందన్నారు. ఎప్పటికైనా ఆ ఇద్దరు రాష్ట్రమంత్రులు జైలుకెళ్లడం ఖాయమని సంచలన కామెంట్స్ చేశారు. గురువారం మీడియా తో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై కేంద్ర ప్రభుత్వం వద్ద అధారాలు ఉన్నాయన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని కొంత మంది మంత్రులు వేల కోట్ల భూములను అమ్ముకుంటున్నారని.. దీన్ని ఎప్పటికైనా బయటపెడతామని హెచ్చరించారు. ఇద్దరు లేదా ముగ్గురు మంత్రులు జైలుకెళ్లడం ఖాయమని ఆయన చెప్పారు.

4

## ప్రభాకర్‌రావు ఏం చెప్పారు?

ఫోన్ ట్యాపింగ్ కేసులో ఉత్కంఠ

ముగిసిన ప్రభాకర్ రావు విచారణ



**హైదరాబాద్, డిసెంబర్ 25:** ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితులందరినీ సిట్ అధికారులు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు పిలిపించారు. ప్రణీత్‌రావు, భుజంగరావు, రాధాకిషన్‌రావు, తిరుపతన్నలను పిలిచిన సిట్.. వారిని విచారించారు. గురువారంతో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు విచారణ ముగియనుండటంతో అందిరితో కలిపి దర్యాప్తు చేస్తోంది సిట్. ప్రభాకర్ రావు 14 రోజుల విచారణ ముగియనుండగా.. నేడు 10 గంటలకు పోలీస్ కస్టడీ నుంచి విడుదల కానున్నారు. అయితే.. 14 రోజుల కస్టడీలో ప్రభాకర్‌రావు ఏం చెప్పారనే దానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించి అనేక ప్రశ్నలకు ఎస్ఐబీ మాజీ చీఫ్ సమాధానం చెప్పనట్లు తెలుస్తోంది. అంతేకాకుండా ఈ కేసుకు సంబంధించి పెన్ డ్రైవ్‌ను సిట్ అధికారులు కీలక ఆధారంగా భావించారు. ప్రభాకర్ రావు ఎస్ఐబీ చీఫ్‌గా పని చేసిన కాలంలో పెన్ డ్రైవ్‌లో ట్యాపింగ్ వివరాలు స్టోర్ చేసినట్లు సిట్ గుర్తించింది. ఈ పెన్ డ్రైవ్ డేటాను ప్రభాకర్ రావు ముందు పెట్టి మరీ విచారించింది సిట్. అయితే 6 వేల ఫోన్ నెంబర్లు ఉన్నప్పటికీ పెన్ డ్రైవ్‌పై ప్రభాకర్ రావు ఎలాంటి జవాబు ఇవ్వనట్లు సమాచారం.

## జీహెచ్ఎంసీలో ఆరు కొత్త జోన్లు




హైదరాబాద్ మహానగర పాలక సంస్థ డీలిమిటేసన్‌కు సంబంధించి తుది నోటిఫికేషన్ విడుదలైంది. డివిజన్ల సంఖ్యను 300లకు పెంచుతూ.. ప్రస్తుతము న్న ఆరు జోన్లను 12కు, ఇదివరకున్న 30 సర్కిళ్లను 60కి పెంచుతూ నోటిఫికేషన్ వెలువరించింది.

### సర్కిళ్లు, డివిజన్ల సంఖ్య భారీగా పెంపు

**హైదరాబాద్:**

హైదరాబాద్ మహానగర పాలక సంస్థ డీలిమిటేసన్‌కు సంబంధించి తుది నోటిఫికేషన్ విడుదలైంది. డివిజన్ల సంఖ్యను 300లకు పెంచుతూ.. ప్రస్తుతమున్న ఆరు జోన్లను 12కు, ఇదివరకున్న 30 సర్కిళ్లను 60కి పెంచుతూ నోటిఫికేషన్ వెలువరించింది. సర్కిర్ కార్యాలయ్యాలో కొత్త జోన్లు ఏర్పడు తాయని జీహెచ్ఎంసీ తెలిపింది.డివిజన్ల డీలిమిటేషన్‌కు సంబంధించి ఈనెల 9న ప్రాథమికి నోటిఫికేషన్ ఇచ్చారు. దాంతో.. 6 వేలకు పైగా అభ్యంతరాలు వచ్చాయి. వీటిలో సహేతుకుమైన అభ్యంతరాల ను పరిగణలోకి తీసుకుంది జీహెచ్ఎంసీ. వీటిని పరిశీలించి.. గురువారం డీలిమిటేషన్‌కు సంబంధించి తుది నోటిఫకేషన్. దీని ప్రకారం కొత్తగా శంషాబాద్, గోల్కొండ, మల్కాజిగిరి, ఉప్పల్, కుత్బుల్లాపూర్, రాజేంద్రనగర్ జోన్లుగా ఏర్పడనున్నాయి.



4

## ఖండాంతర కె-4 క్షిపణి ప్రయోగం సక్సెస్

ఐఎన్ఎస్ అరిఘాత్ నుంచి ప్రయోగం

2.5 టన్నుల వార్‌హెడ్ మోసుకెళ్లే క్షిపణి

'అణు త్రయం'లో మరో ముందడుగు

## కాటారంలో అటల్ బిహారి వాజపేయి జయంతి వేడుకలు



**వాస్తవం : కాటారం**
కాటారం మండల శాఖ ఆధ్వర్యంలో భారతరత్న, మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారి వాజపేయి జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అటల్ జీ దేశానికి అందించిన సేవలు, ఆయన ఆశయాలు ప్రతి బీజేపీ కార్యకర్తకు మార్గదర్శకమని నాయకులు పేర్కొన్నారు. ఆ మహోనీయుని ఆశయాల సాధన కోసం ప్రతి కార్యకర్త నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు పాగె రంజిత్ కుమార్, సీనియర్ నాయకుడు దుర్గం తిరుపతి, మాజీ మండల అధ్యక్షులు బండము మల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు ఆత్మకూరి స్వామి యాదవ్, బొంతల రవీందర్, గోగుల రాజేష్ పాల్గొన్నారు.

## జంగల్ కటింగ్ పనులను ప్రారంభించిన మనాలి ఠాకూర్



**వాస్తవం:అంతర్గాం:** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గాం గ్రామపంచాయతీ పరిధిలోని రోడ్డుకు ఇరు పక్కల పెరిగినటువంటి జంగల్ కటింగ్ పనులను రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్ ప్రారంభించారు. అనంతరం నూతనంగా ఎన్నికైనటువంటి ఆంబోతు రవి నాయక్ తాను సొంతగా ట్రాక్టర్ నడుపుతూ చుట్టుపక్కల ఉన్నటువంటి పిచ్చి మొక్కలను పొదలను బ్లేడు ట్రాక్టర్‌తో చదను చేశారు .అలాగే రాబోయే కాలంలో టీటీఎస్ అంతర్గాం గ్రామాన్ని సుందరీకరణ చేస్తానని ఆంబోతు రవి నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉష, వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






# మోర్తాడ్‌లో బీఆర్ఎస్‌కు భారీ షాక్



## కాంగ్రెస్ పార్టీ లో చేరిన మోర్తాడ్ మాజీ సర్పంచ్ అజీస్

**మోర్తాడ్:వాస్తవం**
నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి నాయకత్వంలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా సాగుతుండటంతో ఇతర పార్టీల నుండి వలసలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే మోర్తాడ్ మండలానికి చెందిన కీలక నాయకుడు, మాజీ సర్పంచ్ అజీస్ గురువారం బీ.ఆర్.ఎస్. పార్టీని వీడి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి తన నివాసంలో అజీస్ కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. గత కొంత కాలంగా బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా ఉన్న అజీస్, కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ప్రజా రంజక పాలన ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు కార్యకర్తలు వెల్లడించారు. ఈ చేరికతో మోర్తాడ్ మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కానుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని సందడి చేశాయి. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుముత్యాల రాములు జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి గిర్మాజీ గోపి. కమ్మర్ పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బూత్ పురం మైపాల్. వీరితో పాటు పలువురు స్థానిక నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

**కార్యకర్తల్లో ఉత్సాహం**

అజీస్ చేరికతో మోర్తాడ్ కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. రాబోయే రోజుల్లో బాల్కొండ నియోజకవర్గ వ్యాప్తంగా మరిన్ని చేరికలు ఉంటాయని, బాల్కొండ గడ్డపై కాంగ్రెస్ జెండాను రెపరెపలాడిస్తామని ఈ సందర్భంగా నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ



**మోర్తాడ్:వాస్తవం**
నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని దోన్పాల్ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. పశువుల ఆరోగ్యం, జీవాల పెంపకందారుల సంక్షేమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని సుమారు 1860 గొర్రెలు. మేకలకు నట్టల నివారణ మందులను వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ ముత్యాల రాములు, దోన్పాల్ గ్రామ సర్పంచ్ ముత్యాల బాజమ్మ, ఉప సర్పంచ్ కోరం సాయి, మాజీ సర్పంచ్ దేవన్న హాజరయ్యారు. వారు స్వయంగా పెంపకందారులకు మందులను అందజేసి, జీవాలకు వేయించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. వాతావరణ మార్పుల నేపథ్యంలో గొర్రెలు, మేకలకు సోకే అంతర్గత నట్టల వల్ల జీవాలు నష్టపోయే ప్రమాదం ఉందని, ఈ ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సకాలంలో మందులు వేయడం వల్ల జీవాల మరణాల రేటు తగ్గుతుందని, తద్వారా పెంపకందారులకు ఆర్థిక లాభం చేకూరుతుందని వారు పేర్కొన్నారు. పశువైద్యాధికారి డాక్టర్ గౌతమ్ రాజు మాట్లాడుతూ.. నట్టల నివారణ అనేది గొర్రెలు, మేకల అభివృద్ధికి చాలా కీలకమని వివరించారు. ఈ మందుల పంపిణీ ద్వారా జీవాల రోగనిరోధక శక్తి పెరుగుతుందని, వ్యాధుల బారి నుండి రక్షణ లభిస్తుందని తెలిపారు. పశువైద్య సిబ్బందితో కలిసి ఆయన ప్రతి జీవానికి మందు అందేలా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సిబ్బందితో పాటు గొర్రెలు, మేకల పెంపకందారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. బైకం దేవన్న, గంగాధర్, స్వామి, సతీష్, గంగమోహన్, నవీన్, నర్సయ్య తదితరులు తమ జీవాలకు మందులు వేయించుకొని, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తమ గ్రామంలోనే ఉచితంగా మందులు పంపిణీ చేయడం పట్ల పెంపకందారులు హర్షం వ్యక్తం చేస్తూ పశుసంవర్ధక శాఖకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# చందుర్తిలో ఘనంగా అటల్ బిహారీ వాజ్ పేయ్ శత జయంతి



**వాస్తవం : చందుర్తి**

భారతీయ జనతా పార్టీ చందుర్తి మండల అధ్యక్షులు మొకిలే విజేందర్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో దేశ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొకిలె విజేందర్ మాట్లాడుతూ...అటల్ బిహారీ వాజ్ పేయి ఒక గొప్ప రాజకీయ నాయకుడుని, కవి,రాజనీతిజ్ఞులు భారతదేశానికి పదవ ప్రధానమంత్రిగా పనిచేశారని, ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో భారతదేశంలో అనేక ఆర్థిక సంస్కరణలు విదేశీ విధానంలో గణనీయమైన మార్పులు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలం బిజెపి చందుర్తి మండల ప్రధాన కార్యదర్శి పెరుక గంగరాజు, సీనియర్ నాయకులు చిలుముల హన్మయ్యచారి, ఉపాధ్యక్షులు మట్కం మల్లేశం, యువ మోర్చా మండల అధ్యక్షులు మోత్కుపల్లి రాజశేఖర్, మర్రి రాజు, బూత్ అధ్యక్షులు సిరికొండ తిరుపతి, గుడిసె గంగరాజు, తర్రె దినేష్, కాదాసు సాయి కుమార్, తర్రె అరవింద్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మనుస్మృతి గ్రంథాల దహనం



**-విద్యా, ఉపాధి సౌకర్యాలు అందరికీ చేరాలి**

**-సామాజిక ప్రజా సంఘాల నాయకులు**

**వాస్తవం : గజ్వేల్ ఆర్ సి:**

వేల సంవత్సరాలుగా బహుజనులందరినీ సమాజం మనుషులుగా గుర్తించలేదని కేవలం కొన్ని కులాలు మాత్రమే విద్యకు, సౌకర్యాలు అనుభవించాయని దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కార్యదర్శి చిప్పల యాదగిరి, సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య, ఎమ్మార్పీఎస్ పోలిట్ బ్యూరో సభ్యులు నాయకులు మైస రాములు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1927 సంవత్సరంలో డిసెంబర్ 25 రోజున మనుస్మృతి గ్రంథాన్ని తగలబెట్టారని సమాజంలో వివక్ష అనిచివేత లకు మనుస్మృతి గ్రంథమే కారణమని తెలిపారని అన్నారు. ఆనాడు ప్రజలపై చట్టం లాగా రుద్ది బలవంతంగా క్రింది కులాలన్నింటినీ విద్యా ఉపాధికి దూరం చేసి ఉన్నత కులాలకు బానిసలుగా మార్చారని అన్నారు. కొన్ని వేల సంవత్సరాలుగా అమలు చేయడంతో కట్టుబాట్లు సాంప్రదాయాలు పేరుతో క్రింది కులాలను హింసించడం జరిగిందని అన్నారు. నేటికీ అంటరానితనం వివక్షత అనిచివేత కొనసాగుతున్నాయని అన్నారు. కేవలం బ్రాహ్మణులకు, వైశ్యులకు, క్షత్రియులకు మాత్రమే సంపదలు, ఆస్తులు, విజ్ఞానం ఉండాలని ఇతర బహుజనులకు కులాల వారికి, మహిళలకు ఆస్తులు సంపద విజ్ఞానం ఉండకూడదని మనుధర్మ శాస్త్రం తెలుపుతుందని అన్నారు. పురుషులకు మహిళలు బానిసలాగా సేవ చేసుకుంటూ మాత్రమే ఉండాలని మనస్మృతి గ్రంథం తెలుపు తుందని అన్నారు. నేడు దేశంలో బిజెపి ప్రభుత్వం అటువంటి పాలన అమలు చేయాలని చట్టాల్లో మార్పులు చేసు కుంటూ వస్తుందని అన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడు కోవాలని ప్రజలను వివక్షగా పాటించే సనాతన, మనుధ ర్మాలను వ్యతిరేకించాలని అంటరానితనం వివక్షతకు వ్యతిరే కంగా సామాజిక ఉద్యమాలు నిర్వహించాలని ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం అంబేద్కర్ సంఘం సంఘం నాయకులు అటుకూరి రాములు, స్వామి, పంబాల ఎల్లయ్య కృష్ణ మాల మహానాడు యువజన రాష్ట్ర అధ్యక్షులు నీరుడి స్వామి, ఎమ్మార్పీఎస్ నాయకులు పొన్నాల కుమార్ ప్రవీణ్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు

## అటల్ బిహారి వాజ్ పేయ్‌కి

# ఘన నివాళి



**వాస్తవం: వేములవాడ**

భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పేయ్ శత జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ వేములవాడ రూరల్ మండల శాఖ అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో గురువారం వాజ్ పేయ్ చిత్ర ఫోటోకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పరమేష్ మాట్లాడుతూ....వాజ్ పేయ్ తనదైన శైలితో భారతదేశ అభివృద్ధిలో కొత్త బాటలు వేసిన ఆలోచనపరుడని, భారత్ పోక్రాన్ అణు పరీక్షలతో అగ్రదేశాల వెన్నులో వణుకు పుట్టించే పరాక్రమ యోధుడని, పాకిస్తాన్ వంటి దేశాన్ని కార్గిల్ యుద్ధంలో మట్టి కలిపించిన ఉక్కుమనిషి గ్రామీణ సడక్ యోజన ద్వారా ప్రతి పల్లెకు రహదారి సౌకర్యాన్ని కల్పించిన గొప్ప నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో హను మా జీపేట సర్పంచ్ జంకె మధు, అచ్చన్నపేట ఉపసర్పంచ్ దాన తిరుపతి, నమిలిగుం డపల్లి ఉపసర్పంచ్ గుంటి వంశీకృష్ణ, నాగయ్య పల్లి వార్డ్ మెంబర్ తోట శేఖర్, నమిలి గుండపల్లి వార్డ్ మెంబర్ జిట్ట బోయిన మల్లేశం, బాలరాజు పల్లి వార్డ్ మెంబర్ నేదురి లక్ష్మణ్, హనుమాజీపేట వార్డు మెంబర్ పెద్ద పెల్లి మనోజ్, బిజెపి పార్టీ నాయకులు బండ మల్లేశం, కుంటయ్య, లక్కం తిరుపతి, జంగం నరేష్, బండ గోపాల్, గుజ్జుల్ల గంగారెడ్డి, మంద శేఖర్, కట్ట శ్రీధర్ పాల్గొన్నారు.

## ఘనంగా తుల ఉమ జన్మదిన వేడుకలు



**వాస్తవం: చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, చందుర్తి మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ మాజీ జెడ్పీ చైర్ పర్సన్ తుల ఉమ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. తుల ఉమ మరోన్నో జన్మదిన వేడుకలు నిర్వహించాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు లింగంపల్లి రాజేందర్, గొల్లపల్లి హరిబాబు, బిఆర్ ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ఐర్నేని సతీష్, జలగం అజయ్, గొల్లం రాజు, లింగంపల్లి అంజి, లింగంపల్లి శ్రీకాంత్ పాల్గొన్నారు.






## ఇద్దరు మంత్రుల

# వేలకోట్ల అక్రమార్జన

## వారిపై కేంద్ర దర్యాప్తు సంస్థ నిఘా

➤ఆ ఇద్దరు మంత్రులకు జైలు తప్పదు

➤కేంద్ర మంత్రి బండి సంచలన ఆరోపణ



❍కేసీఆర్ మీద రేవంత్ భాష సరైంది కాదు

❍తెలంగాణాకు పట్టిన పెద్ద శని కేసీఆర్ కుటుంబమే

❍కాబట్టే ప్రజలు ఫామ్‌హౌస్‌కు పరిమితం చేశారు

**రాష్ట్రంలో ఇద్దరు మంత్రులు వేల కోట్ల అక్రమ ఆస్తులు కూడబెట్టుకుంటున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. వారిపై ఇప్పటికే కేంద్ర దర్యాప్తు సంస్థల నిఘా ఉందన్నారు. ఎప్పటికైనా ఆ ఇద్దరు రాష్ట్రమంత్రులు జైలుకెళ్లడం ఖాయమని సంచలన కామెంట్స్ చేశారు. గురువారం మీడియా తో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై కేంద్ర ప్రభుత్వం వద్ద అధారాలు ఉన్నాయన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని కొంత మంది మంత్రులు వేల కోట్ల భూములను అమ్ముకుంటున్నారని.. దీన్ని ఎప్పటికైనా బయటపెడతామని హెచ్చరించారు. ఇద్దరు లేదా ముగ్గురు మంత్రులు జైలుకెళ్లడం ఖాయమని ఆయన చెప్పారు.**

**హైదరాబాద్, డిసెంబర్ 25:** రాష్ట్రంలో ఇద్దరు మంత్రులు వేల కోట్ల అక్రమ ఆస్తులు కూడబెట్టుకుంటున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. వారిపై ఇప్పటికే కేంద్ర దర్యాప్తు సంస్థల నిఘా ఉందన్నారు. ఎప్పటికైనా ఆ ఇద్దరు రాష్ట్రమంత్రులు జైలుకెళ్లడం ఖాయమని సంచలన కామెంట్స్ చేశారు.గురువారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై కేంద్ర ప్రభుత్వం వద్ద అధారాలు ఉన్నాయన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని కొంతమంది మంత్రులు వేల కోట్ల భూములను అమ్ముకుంటున్నారని.. దీన్ని ఎప్పటికైనా బయటపెడతామని హెచ్చరించారు. ఇద్దరు లేదా ముగ్గురు మంత్రులు జైలుకెళ్లడం ఖాయమని ఆయన చెప్పారు. కాళేశ్వరం స్కామ్ నుంచి తప్పించుకోవడానికే కేసీఆర్ కృష్ణా జలాల అంశాన్ని కొత్తగా తెరమీదకు తెచ్చారని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం లాగే రేవంత్ రెడ్డి సర్కార్ కూడా పనిచేస్తోందని ఆయన ఆరోపించారు. అప్పుడు పథకాల అమలుపై ప్రజలు నిలదీస్తారని కేసీఆర్ కొత్త అంశాలను తెరపైకి తెచ్చేవారని.. ఇప్పుడు రేవంత్ సైతం అదే డ్రామా ఆడుతున్నారని కేంద్రమంత్రి విమర్శించారు. కేసీఆర్ మీద రేవంత్ రెడ్డి మాట్లాడిన భాష సరైంది కాదన్నారు. ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తులు మాట్లాడే ముందు జాగ్రతగా ఉండాలని.. అంతేకానీ ఇలా దిగజారి మాట్లాడితే ఆ పదవికి ఉన్న గౌరవం తగ్గుతుందని హితవు పలికారు. మాజీ సీఎం పై రేవంత్ రెడ్డి వాడిన భాషమీదే తెలంగాణలో ప్రస్తుతం తీవ్ర చర్చ జరుగుతోందన్నారు. నీటి వాటాల అంశంలో తప్పు చేసింది కేసీఆర్ అని అన్నారు.అప్పుడు రెండు రాష్ట్రాల మధ్య ఒప్పందం జరిగిందని.. నీటి పంపకాల అంశంలో అప్పట్లో తాను చేసిన వ్యాఖ్యలను ఓ ఐఏఎస్ అధికారి ట్వీట్ చేశారని గుర్తుచేశారు. కృష్ణా జలాల అంశంలో కేసీఆర్ తప్పుడు నిర్ణయాల వల్లే ఇందంతా జరిగిందని విమర్శించారు. అనేకసార్లు అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కేసీఆర్ తప్పించుకున్నారన్నారు. కేసీఆర్‌ను రేవంత్ తిట్టడం వెనక సింపతీ పెంచే కుట్ర దాగుందని.. కానీ ఇందుకోసం మరీ ఇంత జుగుప్సాకరమైన భాష అవసరం లేదన్నారు. తెలంగాణాకు పట్టిన పెద్ద శని కేసీఆర్ కుటుంబమని బండి ధ్వజమెత్తారు. కేసీఆర్ శని కాబట్టే ప్రజలు ఫామ్‌హౌస్‌కు పరిమితం చేశారన్నారు. అక్రమార్జన చేస్తున్న ఆ ఇద్దరు మంత్రులు ఎవరు? బండి సంజయ్ వ్యాఖ్యల్లో నిజం ఉందా? కేవలం సంచలనం కోసమే అలా మాట్లాడారా? నిజంగా కేంద్ర నిఘా సంస్థలు నజర్ పెట్టాయా? అనే ఆసక్తికర చర్చకు బండి తెరతీశారు.

# సీఎంవో నుంచి జయేశ్‌రంజన్ అవుట్

**ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఉద్వాసన**

**మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ విభాగానికి బదిలీ**

**రాష్ట్రంలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు**

**హైదరాబాద్, డిసెంబర్ 25 :** రాష్ట్రంలో మరోమారు ఐఏఎస్ అధికారులు భారీగా బదిలీ అయ్యారు. ఈ మేరకు గురువారం రాత్రి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. తాజా బదిలీల్లో సీనియర్ ఐఏఎస్ అధికారి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న జయేశ్ రంజన్‌ను సీఎంవోనుంచి ఉద్వాసన పలికారు. మెట్రోపాలిటన్ ఏరియా స్పెషల్ చీఫ్‌సెక్రటరీగా జయేశ్ రంజన్‌ను నియమించారు. ఆయన పర్యాటక శాఖ స్పెషల్ సీఎస్‌గా కూడా కొనసాగనున్నారు. కొంతకాలంగా సీఎంవోలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న జయేశ్ రంజన్.. తన పరిధి దాటి పరిశ్రమల శాఖ వ్యవహారాల్లో నిత్యం తలదూర్చుతుండం, అక్కడి అధికారులపై కర్రపెత్తనానికి ప్రయత్నించడం పలుమార్లు వివాదాస్పదమైంది. సిరిసిల్ల కలెక్టర్‌గా ఉన్న ఎం హరి తను టీజీపీఎస్సీ కార్యదర్శిగా బదిలీ చేశారు. అక్కడే అదనపు కలెక్టర్‌గా విధుల్లో ఉన్న గరిమా అగర్వాల్‌కు సిరిసిల్ల కలెక్టర్‌గా పూర్తి బాధ్యతలు అప్పగించారు. భవేశ్‌మిశ్రాను ఇండస్ట్రీ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ సెల్ అడిషనల్ సీఈవోగా ప్రభుత్వం నియమించింది. మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీగా ఈవీ నరసింహారెడ్డి నియమితులయ్యారు.అలాగే నిర్మలా కాంతి వెస్లీని హ్యూమన్‌రైట్స్ కమిషన్ సెక్రటరీగా, హనుమంతు నాయక్‌ను ఎస్సీ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కు వీసీ అండ్ ఎండీగా నియమించారు. భువనగిరి అదనపు కలెక్టర్ జీ వీరారెడ్డిని టీజీఐఐసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా, వికారాబాద్ అదనపు కలెక్టర్ జీ లింగ్యానాయక్‌ను స్టేట్ ఎలక్షన్ కమిషన్ సెక్రటరీగా నియమించారు. హైదరాబాద్ అదనపు కలెక్టర్ (లోకల్‌బాడీ)గా జీ జితేందర్‌రెడ్డిని, ఆ స్థానంలో ఉన్న కదివరన్‌ను అడిషన్ కలెక్టర్ (రెవెన్యూ)గా బదిలీ చేశారు. అలాగే మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండీగా బీ షఫీఉల్లా(ఐఎఫ్ఎస్)కు బాధ్యతలు అప్పగించారు.

**పలువురికి జోనల్ కమిషనర్‌గా బాధ్యతలు**

జీహెచ్ఎంసీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పలువురు ఐఏఎస్‌లకు జోనల్ కమిషనర్ బాధ్యతలు అప్పగించారు. శేర్‌లింగంపల్లి జోన్ కమిషనర్‌గా బోర్గాడే హేమంత్ సహదేవ్‌రావు, కూకట్‌పల్లికి అపూర్వచౌహాన్, కుత్బుల్లాపూర్‌కు సందీప్‌కుమార్‌ఝా, చార్మినార్‌కు ఎస్ శ్రీనివాస్‌రెడ్డి, గోల్కొండకు జీ ముకుందరెడ్డి, ఖైరతాబాద్‌కు ప్రియాంక ఆల, రాజేంద్రనగర్‌కు అనురాగ్ జయంతి, సికింద్రాబాద్‌కు రవికిరణ్, శంషాబాద్‌కు కే చంద్రకళ, ఎల్బీనగర్‌కు హేమంత్‌కేశవ్ పాటిల్, మల్కాజిగిరికి సంచిత్ గంగ్వార్, ఉప్పల్ జోనల్ కమిషనర్‌గా రాధికా గుప్తాను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# ఖండాంతర కె-4 క్షిపణి ప్రయోగం సక్సెస్

**ఐఎన్ఎస్ అరిఘాత్ నుంచి ప్రయోగం**

**2.5 టన్నుల వార్‌హెడ్ మోసుకెళ్లే క్షిపణి**

**'అణు త్రయం'లో మరో ముందడుగు**



**న్యూఢిల్లీ, డిసెంబరు 25:** వ్యూహాత్మక రక్షణ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా మనదేశం కీలక క్షిపణి పరీక్షను నిర్వహించింది. అణు సామర్థ్య జలాంతర్గామి నుంచి బంగాళాఖాతంలో మధ్యస్థ స్థాయి ఖండాంతర క్షిపణిని పరీక్షించి మన అణు శక్తిని ప్రపంచానికి చాటింది. మంగళవారం విశాఖపట్నం తీరంలో ఐఎన్ఎస్ అరిఘాత్ జలాంతర్గామి నుంచి కె-4 క్షిపణి ప్రయోగాన్ని విజయవంతంగా నిర్వహించారు. 3,500 కి.మీ. పరిధిలోని లక్ష్యాలను ఛేదించడానికి రూపొందించిన ఈ క్షిపణితో భారత్ సముద్ర ఆధార అణు శక్తికి మరింత బలం చేకూరనుంది. కె-4 జలాంతర్గామి నుంచి ప్రయోగించే ఖండాంతర క్షిపణి (ఎస్ఎల్‌బీఎం)తో భూ ఉపరితలం, గగనతలం, సముద్రగర్భం నుంచి అణు దాడుల సామర్థ్యం ఉన్న దేశాల సరసన భారత్ చేరింది. మూడు రకాలుగా రహస్య దాడులు చేసే మన దేశ అణ్వాయుధ త్రయంలో కె-4 క్షిపణులు కీలక పాత్ర పోషిస్తాయి. అణు దాడుల నిరోధక గస్తీ కోసం సముద్రంలో రహస్యంగా, నిశ్శబ్దంగా సుదీర్ఘ కాలం పాటు సంచరించే అరిహంత్ తరగతి జలాంతర్గాముల కోసం వీటిని రూపొందించారు. భూ ఉపరితలం నుంచి దాడులు చేసే అగ్ని-3 క్షిపణి నుంచి దేశంలోనే అత్యధిక దూరంలోని లక్ష్యాలను ఛేదించే సముద్ర ఆధార కె-4 క్షిపణిని అభివృద్ధి చేశారు. ఈ క్షిపణి 2.5 టన్నుల అణు వార్‌హెడ్‌లను మోసుకెళ్లగలదు.మధ్యస్థ స్థాయి, ఘన ఇంధన జలాంతర్గామి నుంచి ప్రయోగించే ఖండాంతర క్షిపణి కె-4. ఈ క్షిపణుల సిరీస్‌లో 'కె' అనే అక్షరాన్ని ఏపీజే అబ్దుల్ కలామ్ స్మృత్యర్థం పెట్టారు. దీనిని డీఆర్‌డీవో అభివృద్ధి చేయగా, క్షిపణులను భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్) తయారు చేస్తోంది. ఈ క్షిపణిని అరిహంత్ తరగతి ఐఎన్ఎస్ అరిహంత్, ఐఎన్ఎస్ అరిఘాత్ వంటి జలాంతర్గాముల కోసం ప్రత్యేకంగా అభివృద్ధి చేశారు. ఈ క్షిపణితో సముద్రంలో మన యుద్ధ సామర్థ్యం గణనీయంగా పెరుగుతుంది. అంతకుముందు 700 కి.మీ పరిధి మాత్రమేగల కె-15 (సాగరిక)పైనే ఆధార పడేవారు. 10 నుంచి 12 మీటర్ల పొడవుండే కె-4 క్షిపణి 17 నుంచి 20 టన్నుల వరకు బరువు ఉంటుంది. రెండు దశల స్థిర రాకెట్ మోటార్‌తో పనిచేస్తుంది. తాజా కె-4 పరీక్ష మన దేశానికి వ్యూహాత్మకంగా చాలా కీలకమైనది. త్వరలోనే జలాంతర్గాముల అమ్ములపొదిలో చేరే ఈ క్షిపణితో అణుదాడుల నిరోధక సామర్థ్యం మరింత పెరుగుతుంది.

# జర్నలిస్టుల మధ్య విభజన తగదు

### జీవో నంబర్ 252ను మార్చాల్సిందే

### జీవోతో 10వేల మందికి అన్యాయం

### పోరాటానికి జర్నలిస్టు సంఘాలు సిద్ధం




**జర్నలిస్టుల** ఆశలపై నీళ్లు చల్లేలా, ఒక్క జీవోతో 10 వేల మంది అక్రిడిటేషన్లకు కోత విధించేలా తీసుకువచ్చిన జీవో నంబర్ 252ను తక్షణమే సవరించాలని జర్నలిస్ట్ సంఘాలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నాయి. ప్రభుత్వం నూతన అక్రిడిటేషన్ల జారీ కోసం ఇచ్చిన జీవో నంబర్ 252లోని నిబంధనలతో జర్నలిస్టు సమాజానికి తీరని నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రెండేండ్లుగా కొత్త అక్రిడిటేషన్లు మంజూరు చేయకుండా, ఇప్పుడు అడ్డగోలుగా ఉత్తర్వులు ఇవ్వడం దారుణమని జర్నలిస్టు సంఘాలు మండిపడుతున్నాయి.. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండే జర్నలిస్టుల మధ్య విభజన చేసి, విభేధాలకు తావిచ్చేలా నిబంధనలను జీవోలో పొందుపరిచింది. జర్నలిజానికి రెండు కళ్లలాంటి డెస్క్, ఫీల్డ్ జర్నలిస్టులుగా విభజన చేయడం సరికాదనే అభిప్రాయం జర్నలిస్టు వర్గాల్లో వ్యక్తమవుతోంది. డెస్క్ జర్నలిస్టులను వేరు చేయడానికి మీడియా కార్డుల ప్రతిపాదనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. జర్నలిస్టుల ప్రాథమిక హక్కులను కాలరాస్తున్న ఈ జీవోను తక్షణమే సవరించాలనే డిమాండ్ పెరుగుతోంది. ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్ 252ను వెంటనే రద్దుచేసి అన్ని జర్నలిస్టు సంఘాలను సంప్రదించాలని జర్నలిస్టు సంఘాలన్ని ఐక్యఉద్యమానికి సిద్ధమవుతున్నాయి. వాస్తవానికి ఈ వివాదాస్పద జీవో 252 తీసుకురావడం వెనక ఎవరున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులను పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత జర్నలిస్టుల బతుకులు బాగుపడతాయని అంతా ఆశించారు. అయితే ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయినా ఇంతవరకూ జర్నలిస్టులకు రేవంత్ సర్కార్ చేసింది ఏమీ లేదనే అభిప్రాయం జర్నలిస్టు వర్గాల్లో ఉంది. ఒక్క మీడియా అకాడమీ ఛైర్మెన్‌గా శ్రీనివాస్ రెడ్డిని నియమించి చేతులు దులుపుకున్నది. అసలు మీడియా అకాడమీ ఛైర్మెన్‌గా శ్రీనివాస్ రెడ్డిని నియమించినప్పుడే పాత్రికేయులకు ఒరిగేదేమీ ఉండదనే విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ విమర్శలను నిజం చేస్తూ ఇప్పటివరకూ ఆ పదవిలో ఉండి ఆయన జర్నలిస్టులకు చేసిన మేలు ఏంటో అర్థంకాదు. అసలు ఈ జీవో 252 తీసుకరావడంలో ఉన్న జర్నలిస్టు పెద్దలు ఎవరనేది తేలాల్సి ఉంది. ప్రభుత్వం ఎవరినైనా సంప్రదించిందా? లేక గతంలో వేసిన అధ్యయన కమిటీ సిఫార్సుల మేరకు ఈ జీవోని తీసుకొచ్చారా? అనేది ప్రభుత్వం నుంచి స్పష్టత రాలేదు. అదేవిధంగా కొత్తగా డిజిటల్ మీడియాను గుర్తించడం అనేది అభిందించదగ్గ పరిణామమే అయినా ఈ గుర్తింపులో కూడా మళ్లీ కార్పోరేట్ మీడియాలకు కొమ్ము కాసే విధానమే ఉంది. చిన్న, మధ్య,ఇండిపెండెంట్ జర్నలిస్టులకు న్యాయం చేసే విధానమే కానరావడం లేదు. పత్రికలు, మీడియాలు అంటే కేవలం కొన్ని కార్పోరేట్ మీడియాలు, పార్టీ మీడియాలే అన్నట్లు నాటి బీఆర్ఎస్ సర్కార్ నేటి కాంగ్రెస్ సర్కార్ వ్యవహరించడం దారుణం. అసలు తెలంగాణ ఏర్పాటులో ముఖ్యభూమిక పోషించింది చిన్న,మధ్య, ఇండిపెండెంట్ జర్నలిస్టులే. తీరా తెలంగాణ ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ సర్కార్ పదేండ్లు ప్రశ్నించిన పాత్రికేయులను కేసులతో ఇరుకున పెట్టడమే కాక చిన్న మీడియాలకు చేసింది శూన్యమే. ఇప్పుడు రేవంత్ ప్రభుత్వం కూడా ఇదే తరహాపోకడలో ఉండటం గమనించాల్సిన అంశం. గత ప్రభుత్వ హయాంలో ఓ జర్నలిస్టు సంఘం హవా నడిచింది. ఇప్పుడు మరో జర్నలిస్టు సంఘం పెత్తనం నడుస్తోంది. అయితే ఈ రెండు సంఘాలు ఇప్పుడు బయటకి వచ్చి ప్రభుత్వాల మీద నిందలు వేస్తూ తాము ఏదో జర్నలిస్టు వర్గాలకు మేలు చేసినట్లుగా నటిస్తున్నాయి. వాస్తవానికి మీడియాలు,సంఘాలు అనే వివక్షత లేకుండా చిన్నపెద్ద అనే తారతమ్యం లేకుండా ప్రజల కోసం పనిచేసే వర్కింగ్ జర్నలిస్టులందరికీ మేలు చేయడమే ప్రభుత్వ విధానంగా ఉండాలే తప్ప ఏదో ఒక సంఘమో లేక ఏదో ఒక సిండికేట్ పాత్రికేయ మీడియా ప్రతినిధుల ప్రభావంలో పడి సమస్యలను ప్రభుత్వాలు కోరి తెచ్చుకుంటూ యావత్ పాత్రికేయ ప్రపంచానికి తీరని ద్రోహం చేస్తున్నాయి. వివిధ వర్గాలను ఓటు బ్యాంకుగా చూస్తూ వేల కోట్ల రూపాయలను వివిధ కానుకల రూపంలో దుబారా చేస్తున్న ప్రభుత్వాలు సమాజంలో అత్యంత ముఖ్యభూమిక పోషించే జర్నలిస్టుల విషయంలో చేయి విదల్చడానికి మనస్సు రావడం లేదు. పైగా ఉన్నవాటిలో కోతలు పెట్టే దిశగా అడుగులు వేస్తుండటం దారుణం. అసలు ఓ పత్రిక పాఠకులకు చేరాలంటే వార్తలు సేకరించే విలేకరి నుంచి దాన్ని పాఠకులకు చేరవేసే పేపర్ బాయ్ వరకు కాలంతో పరిగెత్తి శ్రమించాల్సిందే. విలేకర్లు,డెస్క్ జర్నలిస్టులు, మిషన్ సిబ్బంది,రవాణా సిబ్బంది,పేపర్ బాయ్‌లు ఇలా ఎందరో కష్టపడితే ఓ పత్రిక పాఠకులకు చేరుతుంది. ఇలా చేరడంలో ఆయా వర్గాలు తమ నైపుణ్యాన్ని కాలంతో పరిగెత్తుతూ వేతనాలు అందినా,అందకున్నా కష్టపడుతూ తమ వృత్తి ప్రెస్ అని గర్వంగా చెప్పుకుంటారు. తాము ప్రజలకు సేవ చేస్తున్నామనే తృప్తితో వారు ఈ రంగంలో అనేక కష్టనష్టాలను ఓర్చుకుంటూ బతుకులీడుస్తున్నారు. ఉన్నది ఉన్నట్లుగా చెప్పాలంటే వార్తలు సేకరించే విలేకరి నుంచి పత్రికలను పాఠకులకు చేరవేసే పేపర్‌బాయ్‌లు కూడా జర్నలిస్టులే. ఈ రంగంలో పనిచేసే ప్రతీ ఒక్కరికి అన్ని సంక్షేమ పథకాలు,రాయితీలు,ఫలాలు అందాల్సిందే. డెస్క్ జర్నలిస్టులని,ఫీల్డ్ జర్నలిస్టులని వేరు చేస్తూ జర్నలిస్టు సమాజాన్ని చిన్నది చేసే ప్రక్రియ సరికాదు. ఇప్పటికైనా ప్రభుత్వం జర్నలిస్టు వర్గాలకి ఎలాంటి వివక్షత లేకుండా తాబేదారు పాత్రికేయ సంఘాల ప్రభావంలో పడకుండా అన్నివర్గాల పాత్రికేయులకు చేయగలినంత మేలు చేసే దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉంది. సమాజంలో అత్యంత ప్రభావశీలురైన జర్నలిస్టు వర్గాల నుంచి అనవసరం వివాదాలు, వ్యతిరేకతను కొనితెచ్చుకోడం రేవంత్ సర్కార్‌కి మంచిపరిణామం కాదు. ఇప్పటికైనా మీడియాలంటే కేవలం కొన్ని కార్పోరేట్ మీడియాలే కాదని,జర్నలిస్టులంటే కొందరు భజన సిండికేట్ పత్రికల పాత్రికేయులే కాదని తెల్సుకోవాల్సిన అవసరం ఉంది. నిజం కోసం..జనం కోసం పనిచేసే ప్రతీ వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని జీవోలు తయారు చేయాలే తప్ప ఎవరో తాబేదారు జర్నలిస్టు పెద్దల ప్రభావంలో జీవోలు తయారు చేస్తే తీవ్ర ప్రతిఘటన ఎదుర్కోవాల్సిన పరిస్థితి దాపురిస్తుంది. ఇప్పుడు జీవో 252 విషయం కూడా అంతే.

..............................

**మానసాని కృష్ణారెడ్డి**
**9618616110**
**8074124190**

..............................

## భక్తి శ్రద్ధలతో క్రిస్మస్ ప్రార్థనలు

**వాస్తవం : చిగురుమామిడి:** గురువారం క్రిస్మస్ ఆరాధన ఏసు క్రీస్తు జనన పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని వివిధ గ్రామాల్లో క్రైస్తవ సోదర సోదరీమణులు ప్రార్థనలు, ఆధ్యాత్మిక క్రైస్తవ గీతాలు ఆలపించి భక్తి శ్రద్ధలతో క్రిస్మస్ ఆరాధన నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో క్రైస్తవ సోదర సోదరీమణులకు వివిధ రాజకీయ పార్టీల నాయకులు,నూతన సర్పంచులు పాలక వర్గాల సభ్యులు క్రిస్మస్ ఆరాధన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. నవాబుపేట బిలీవర్స్ ఈస్టన్ చర్చ్‌లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో నూతన పాలక వర్గం గ్రామ సర్పంచ్ దంపతులు గుళ్ళ రజిత రాజు, ఉప సర్పంచ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు,ఏసు క్రీస్తు జనన బోధన సందేశం విన్న అనంతరం వారు మాట్లాడుతూ ఏసు క్రీస్తు ప్రభువు మానవులపై చూపిన ప్రేమ ,దయ, శాంతి మార్గాలు అనుసరిస్తూ మానవులు ప్రతీ ఒక్కరూ ఒకరి పట్ల ఒకరికి సహోదర ప్రేమ చూపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు టి రానా ప్రతాప్ సింగ్,జి రఘు బాబు,బి వేణు గోపాల్,బి విజేత,కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు వంశీ బోయిని కృష్ణ పాల్గొన్నారు.



## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన సబితా ఇంద్రారెడ్డి



**వాస్తవం: రాజేంద్రనగర్**

క్రైస్తవ సోదర సోదరీమణులకు మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. గురువారం మాజీ కౌన్సిలర్ కే. సౌభాగ్య సబితా ఇంద్రారెడ్డి చేత కేక్ కట్ చేయించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి పి. కార్తీక్ రెడ్డికి క్రిస్మస్ వాగ్దానం అందజేశారు. శాంతి, ప్రేమకు చిహ్నంగా జరుపుకునే క్రిస్మస్ పండుగ ప్రజల జీవితాలలో సుఖ శాంతులను తేవాలని సబితా ఇంద్రారెడ్డి ఆకాంక్షించారు.

# వేములవాడలో పిచ్చికుక్కల స్వైరవిహారం



## రాజన్న దర్శనానికి వచ్చిన 21 మంది భక్తులకు కుక్కల కాట్లు గాయాల పాలైన భక్తులు

వాస్తవం : వేములవాడ

దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ రాజరాజేశ్వర స్వామి క్షేత్రంలో కుక్కలు స్వైరవిహారం చేస్తుండగా భక్తులు భయాందోళనకు గురయ్యారు.పుణ్యక్షేత్రంలో ఒక పిచ్చికుక్క స్వైరవిహారం చేస్తూ కంటబడిన వారందరిపై దాడికి తెగబడింది.ఈ ఘటనలో స్వామి వారి దర్శనానికి వచ్చిన సుమారు 21 మంది భక్తులు తీవ్రంగా గాయపడ్డారు.రాజన్న దర్శనం కోసం రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు జాతర గ్రౌండ్ సమీపంలో ఉండగా, ఒక్కసారిగా పిచ్చికుక్క వారిపై దాడి చేసింది.పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా వెంటాడి మరీ కరవడంతో అక్కడ ఒక్కసారిగా కలకలం రేగింది.గాయపడిన వారందరినీ వెంటనే చికిత్స నిమిత్తం వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు ప్రస్తుతం వారికి వైద్యులు చికిత్స అందిస్తున్నారు.జాతర గ్రౌండ్,చుట్టుపక్కల ప్రాంతాల్లో వీధి కుక్కలు, పిచ్చికుక్కలు విచ్చలవిడిగా తిరుగుతున్నాయని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# మాటలు తప్ప ...చేతలు లేవు

## బిఆర్ఎస్ పార్టీ నాయకులు దాచారం కనకయ్య



వాస్తవం : జగదేవపూర్

తెలంగాణ ఉద్యమ నేత మాజీ సీఎం కేసీఆర్ లేకుంటే తెలంగాణ వచ్చేదా అని తెలంగాణ రాకుంటే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేవాడా అని సీఎం రేవంత్ రెడ్డికి మాటలు తప్ప చేతలు లేవు అని మండల బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచారం కనకయ్య అన్నారు.గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన తండ్రి వయసున్న కేసీఆర్ మీద రేవంత్ రెడ్డి అనుచిత విమర్శలు దూషణలు చేస్తూ మాట్లాడొచ్చా అని ఆయన తీవ్రంగా మండిపడ్డారు.ఒక స్టేట్స్‌మెన్‌లా కేసీఆర్ మాట్లాడితే.....ఒక వీధి రౌడీలాగా రేవంత్ చిల్లర మాటలు మాట్లాడుతున్నడు అని చెప్పారు.నీకు దమ్ము ఉంటే కేసీఆర్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పు అని రేవంత్ రెడ్డి నీ అని ఆయన పేర్కొన్నారు.కేసీఆర్ దీక్షా ఫలితం, అమరుల త్యాగాలతో నే తెలంగాణ రాష్ట్రం సాకారమైందని అన్నారు. '29 నవంబర్ 2009 చరిత్ర మలుపు తిప్పిన రోజు.. చారిత్రాత్మక రోజు.. నవంబర్ 29 లేకపోతే డిసెంబర్ 9 లేదు.. డిసెంబర్ 9 లేకపోతే జూన్ 2 లేదు. జూన్ 2 లేకపోతే తెలంగాణ ఎకడిది రేవంత్ రెడ్డికి సీఎం పదవి ఎకడిది.. తెలంగాణ వచ్చింది కాబట్టే ఈరోజు మీరు ఆ పదవిలో ఉన్నారని మర్చిపోయి మాట్లాడుతున్నారన్నారు.కృష్ణా గోదావరి నది జలాలపైన, రాష్ట్ర సమస్యలపైన కేసీఆర్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా దూషణలకు దిగడం సిగ్గుచేట న్నారు. నగర కాలుష్య నివారణకు కేసీఆర్ ఫార్మాసిటీ భూసేకరణ చేస్తే.. రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నేతగా అక్కడి కి వెళ్లి ఫార్మా సిటీ వద్దని చెప్పి ..రైతులకు భూములు వాపస్ ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాడన్నారు. ఇప్పుడు రైతుల భూములు వాపసు ఇవ్వకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడని.. దీనిని కేసీఆర్ ప్రశ్నించారన్నారు.గురుకులాలకు నాణ్యమైన భోజనం పెట్టే దిక్కులేదని, నాలుగు నెలల నుంచి కాస్మోటిక్స్, మెస్ బిల్లులు లేవన్నారు. గ్రీన్ చానల్ ద్వారా బిల్లులు విడుదల చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి మాటలు ఎక్కడ పోయాయన్నారు. విద్యార్థులకు సరిగ్గా భోజనం పెట్టని రేవంత్ రెడ్డిని చెట్టుకు కట్టేసి నీ లాగులో తొండలు జొరగొట్టాలని అన్న తక్కువేనన్నారు. పిల్లల బిల్లులకు కమిషన్లు రావనే బిల్లులు ఇవ్వడం చేతకాని దద్దమ్మవు నువ్వు అని విమర్శించారు. విద్యాశాఖ మంత్రిగా, ఫెయిల్యూర్ సీఎంగా నువ్వే దీనికి బాధ్యత వహించాలన్నారు.కొడంగల్ లో ఓడితే రాజకీయ సన్యాసం చేస్తానని ప్రకటించి గతంలో రేవంత్ రెడ్డి మాట తప్పాడని, ఆయను పార్టీలు మారుదు, శపథాలు చేసి తప్పుడు అలవాటేనని ఎద్దేవా చేశారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్



వాస్తవం : రామగిరి

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ రాం నగర్ చర్చిలో గురువారం క్రిస్మస్ వేడుకలకు ఘనంగా జరిగాయి.సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు పాల్గొని,కేక్ కట్ చేశారు.కల్వరి సువార్త సంఘం చర్చిలో పాస్టర్ రవి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు,వార్డు సభ్యులు పున్నం మనితేజ ను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో చర్చ్ మెంబర్లు జి ప్రభాకర్,అట్టే జోసెఫ్,కొండ్ర నవీన్,సదానందం తదితరులు పాల్గొన్నారు.8 వ కాలనీలో రియర్ సభ్యులు స్థానిక లద్నాపూర్ ఫ్లాట్స్ నివాసి ఎక్కడి స్వరూప - నరసయ్యలు చర్చిలో ప్రార్థనలు చేశారు.సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు వార్డు సభ్యులు బత్తిని ప్రశాంత్,అల్లి రమేష్,పున్నం మణి తేజ లను ఘనంగా సన్మానించారు

# ఆదివారంపేట గ్రామంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



## పాల్గొన్న సర్పంచ్‌లు,ఉప సర్పంచ్,డిజిఎఫ్ వర్కింగ్ జిల్లా అధ్యక్షులు కన్నూరి రాజు

వాస్తవం : రామగిరి

రామగిరి మండలం ఆదివారంపేట గ్రామంలో ఘనగా క్రిస్టమస్ పండుగ వేడుకలు షిలోహు ప్రార్థన మందిరం లో జరిగింది.రెవ.పాస్టర్ కృపావరం కన్నూరి ఆధ్వర్యంలో ఆదివారంపేట గ్రామ సర్పంచ్ ఇల్లందుల సంజీవ్,ఉప సర్పంచ్ మేకల సునీత శ్రీశైలం,అక్కేపల్లి సర్పంచ్ పెయ్యల సంధ్యారాణి సురేష్ పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సర్పంచులకు,ఉపా సర్పంచ్ కి ఆదివారంపేట గ్రామ పాస్టర్ కన్నూరి కృపావరం వారిని శాలువా తో సన్మానించి వారికి ఆశీర్వాదం అందించారు.ఈ కార్యక్రమంలో చర్చ్ పాస్టర్స్ కన్నూరి కృపావరం మార్త,శనిగరం జాన్ మంగ,యూత్ సభ్యులు కన్నూరి రాజు కృపారాణి,కన్నూరి రవితేజ,సంఘ పెద్దలు మోసెస్,బాపు,శంకర్ జ్యోతి,సంఘ విశ్వసులు,తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడలో ఘనంగా క్రిస్మస్ పండగ వేడుకలు

## హాజరైన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి భగవంతుడు ఎక్కడో లేడు తమ సహృదయంలోనే ఉన్నాడు



వాస్తవం : బాన్సువాడ

బాన్సువాడ పట్టణంలోని సిఎస్ఐ చర్చిలో గురువారం ఘనంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడారు. దేవుని ఆశీస్సుల కోసం కులం మతం లేదని మంచి మనసుతో పూజిస్తే అందరి హృదయంలో దేవుడు ఉంటాడని ఆయన అన్నారు అనంతరం అందరితో కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేశారు. సమాజానికి ఉపయోగపడే పనులు చేయాలని ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ఏసుప్రభు అందరి మంచి కోసం సమాజ హితం కోసం అందర్నీ సన్మార్గంలో నడిపించేందుకు కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ నాయకుడు ఎరవల కృష్ణారెడ్డి మోహన్ నాయక్ జంగం గంగాధర్ నార్ల సురేష్ మహమ్మద్ గౌస్ పాస్టర్ రేవాసుదాస్ జార్జ్ స్టీవెన్ దేవ శివకుమార్ జార్జిరిగన్ సూర్య జీన్స్ శాంతి కుమార్ సునీత దేవ సహాయం సిహెచ్ నరేంద్ర ప్రసాద్ సంజీవరావు తార రాజేందర్ మేరి శ్యామల సోదర సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# అటల్ జీ స్ఫూర్తితో దేశం కోసం పనిచేయాలి

**బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్**

**జూలపల్లిలో ఘనంగా వాజపేయి జన్మదిన వేడుకలు**



వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ

భారతరత్న,మాజీ ప్రధాని, పూర్వ బీజేపీ జాతీయ అధ్యక్షులు అటల్ బిహారీ వాజపేయి స్ఫూర్తితో దేశం కోసం పనిచేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్ అన్నారు.జూలపల్లి మండల కేంద్రంలో బీజేవైఎం జిల్లా నాయకులు మల్లెత్తుల అంజి యాదవ్ ఆధ్వర్యంలో వాజపేయ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రదీప్ కుమార్ వాజపేయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్ర భాగాన నిలబెట్టేందుకు ఎన్నో మాత్రమే పథకాలు తీసుకొచ్చారని అంత్యోదయ సిద్ధాంతాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేసే దిశగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారని వాజపేయి చేసిన సేవలను కొనియాడారు.నదుల అనుసంధానం,గ్రామీణ రోడ్లు,దేశ సరిహద్దుల వంటి కీలక అంశాల్లో కార్యదక్షతతో కూడిన రాజనీతిజ్ఞతను ప్రదర్శించారని పేర్కొన్నారు.వారు అందించిన స్ఫూర్తితో నరేంద్ర మోడీ గారు దేశాన్ని ముందుకు నడిపిస్తున్నారని, ఆ క్రమంలో మనమంతా వారు చూపిన మార్గంలో నడిచి రాబోయే రోజుల్లో తెలంగాణలో కమల వికాసానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు మల్లెత్తుల ఆంజనేయులు,నాగుల అన్వేష్, పొన్నం సంతోష్, బీజేపీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ ఒగ్గు మల్లేశం, గడ్డం మల్లారెడ్డి, యాంసాని కొమురయ్య, గడ్డం తిరుపతి రెడ్డి, బోడిగే లక్ష్మణ్ గౌడ్, గొల్లపల్లి రాంరెడ్డి, కూసుకుంట్ల వెంకట్ రెడ్డి, మేరుగు కనకయ్య,కంచి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆవుల బాలనాదం 80వ జయంతి వేడుకలు



వాస్తవం : గంభీరావుపేట

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం పంచశీల విజ్ఞాన కేంద్రంలో జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం జాతీయ మాలల ఐక్యవేదిక మండల అధ్యక్షులు లక్కం బాబు ఆధ్వర్యంలో జాతీయ మాలల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఆవుల బాలనాదం 80 వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం మాట్లాడుతూ బాలనాదం ఉద్యోగాన్ని వదిలిపెట్టి మాలల అభ్యున్నతి కోసం కృషి చేశారు. హైదరాబాదులోని కోటి లో ఉన్న ఇల్లు అమ్మి మాలల ఐక్యవేదిక ఏర్పాటు కోసం కృషి చేశారు. జాతీయస్థాయిలో అన్ని రాష్ట్రాలలోని మా మాలలను ఏకతాటి పైకి తెచ్చి మన హక్కుల కోసం పోరాడాలని తెలియజేశారు. రాష్ట్రమంతటా తిరిగి అన్ని జిల్లాలలో కార్యవర్గ సభ్యులందరిని కలిసి మనమందరం ఐక్యంగా ముందుకు సాగాలని, తెలియజేశారు. ఆవుల బాలనాథం అన్న ఆశయ సాధనకు అందరం కృషి చేయాలని, జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, వార్డు మెంబర్ రెడ్డిమల్ల రాజనర్సు,బరిగెల అభిలాష్, షద్రాక్, లక్కం నాంపల్లి,బరిగెల సురేష్, దోసల రామచంద్రం, కడారి బాబు,మద్దెల బాలరాజు, కడారి రాజు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**అయ్యప్ప నామస్మరణతో మారుమోగిన ప్రాంగణం**



వాస్తవం : ఇల్లంతకుంట

అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం జరిగింది. ఇల్లంతకుంట మండల కేంద్రంలో ప్రముఖ వ్యాపార వేత్తలు ముత్యం బాల గౌడ్(కన్నెస్వామి), ముత్యం కిరణ్ గౌడ్ ఏర్పాటుచేసిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమానికి పెద్ద ఎత్తున అయ్యప్ప స్వామి మాలా ధారణ స్వాముల తో పాటుగా, భక్తులు విచ్చేశారు. దైవ సమానులు, అయ్యప్ప స్వామి గురు పూజ్యులు, శ్రీ రాజు గురుస్వామి ఆధ్వర్యంలో మహా పడిపూజ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి విశేష అభిషేకాల తో పాటుగా, పేట తుళ్ళి, అన్న ప్రసాద వితరణ, పలు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మూగు నాగరాజుశర్మ, గురుస్వాములు ఎర్రోజు గోపాల చారి, బిల్లా రఘువీర్, కామల్ల ఎల్లయ్య ,ఎలుక దేవయ్య ,ముంజ భూపతి, ఈదుల రవీందర్ రెడ్డి ,సింగిరెడ్డి రమణారెడ్డి తో పాటుగా, అయ్యప్ప స్వామి మాలధారణ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో సైబర్ మోసం

**13 లక్షలు కాజేసిన చేసిన సైబర్ నేరగాళ్లు**



వాస్తవం : వేములవాడ

వేములవాడక పట్టణానికి చెందిన ట్రాన్స్ కో ఉద్యోగి ఆవునూరు భాస్కర్ ఖాతా నుండి రూ.13 లక్షలుసైబ ర్ నేరగాళ్లు కాజేశారని ఆ విధంగా వ్యక్తం చేశారు. తన మొబైల్ ఫోన్ కు వచ్చిన ఎపికె ఫైల్ ఓపెన్ చేయడంతో ఫోన్ హ్యాక్ చేసి తన బ్యాంకు ఖాతాలోని రూ.13 లక్షల రూపాయలు ఘరానా మోసగాళ్లు కొట్టేశారని ఆవేదన గురయ్యాడు.కరీంనగర్ జిల్లా గంగాధర మండలం బూరుగుపల్లి ట్రాన్స్ కో లైన్ మెన్‌గా పనిచేస్తున్న భాస్కర్ తన ఖాతాలో ఉన్న నగదు మాయం కావడంతో బాధితుడు లబోదిబోమంటున్నారు.జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేశారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మనాలి ఠాకూర్



**సమ్మక్క-సారలమ్మ వనదేవతలను దర్శించుకున్న రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాకూర్**

వాస్తవం : అంతర్గాం

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మండల కేంద్రంలో ఉన్నటువంటి చర్చి లలో నిర్వహించినటువంటి క్రిస్మస్ వేడుకలలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సతీమణి ఠాగూర్ పాల్గొనడం జరిగింది. అనంతరం సమ్మక్క సారలమ్మ వనదేవతలను దర్శించుకుని జాతర జరుగు ప్రదేశాన్ని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.


నీతిని వీడకుండా
నిజాన్ని కప్పిపుచ్చకుండా
స్వామి చేయకుండా
ఉన్నది ఉన్నట్లుగా రాస్తూ
అనతికాలంలోనే
అశేష పాఠకాదరణ పొంది
నిర్భయిన జర్నలిజానికి ప్రతీక
స్వతంత్ర పాత్రికేయానికి చిరునామాగా
నిలిచిన వాస్తవం డిజిటల్ మీడియాకు
రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో
పాత్రికేయులు కావలెను

కావలెను
రిపోర్టర్లు
జిల్లా ప్రతినిధులు



కె.ఆర్
ప్రధాన
సంపాదకులు
9618616110

జన్మదినోత్సవాలు,
పదవీ విరమణ
శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
వాస్తవం

# ముఖం చూసి బొట్టు పెడుతున్నారు

**అధికారుల లోపాయి కారి ఒప్పందంపై విజిలెన్స్ విచారణ చేపట్టాలి**

**సీతారామ్ ధూళిపాళ**

వాస్తవం : రాజేంద్రనగర్

ముఖం చూసి బొట్టు పెడుతున్నట్లు సామాన్యునికి ఒక న్యాయం బడాబాబులకు ఒక న్యాయం అన్నట్లుగా అధికారుల తీరు దాపురించిందని మణికొండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ఎద్దేవా చేశారు. గురువారం సర్కిల్ పరిధిలోని లాంకో హిల్స్ రహదారి నుండి ఎల్ఐసి కాలనీ వరకు గల రహదారి దుస్థితిని స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ... సామాన్యుడు డ్రైనేజీ లైన్ కోసం రోడ్డును తవ్వితే ఆగమేఘాల మీద అధికారులు వాలిపోతారని అన్నారు. కానీ పెద్ద పెద్ద బహుళ అంతస్తుల సముదాయాలు వారి స్వార్థ ప్రయోజనాల కోసం రహదారులను ధ్వంసం చేసినా పట్టించుకోకపోవడం సిగ్గుచేటని అన్నారు. బడా బాబులకు ఒక న్యాయం సామాన్యునికి ఒక న్యాయం అన్నట్లుగా అధికారుల తీరు



ఉందని విమర్శించారు. బహుళ అంతస్తుల కొరకు చేపట్టిన డ్రైనేజీ పనుల కారణంగా అంజలి గార్డెన్స్, లక్ష్మీ నగర్ కాలనీ రహదారి చెత్తకుప్పలకు నిలయం అయిందన్నారు. దీని కారణంగా దోమల స్వైర విహారంతో పాటు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఇక్కడ రహదారి పునర్నిర్మాణం కోసం మున్సిపల్ శాఖ 80 లక్షల రూపాయలు వెచ్చించి రోడ్డు వేయడం జరిగిందని సూచించారు. ఇప్పటికీ ఐదు సార్లు మరమ్మతులు చేసి అసంపూర్తిగా వదిలేయడం వల్ల వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలియజేశారు. టీం ఫోర్ బహుళఅంతస్తుల సముదాయం చేపట్టిన పైప్ లైన్ పనులతో మురుగు నీటి దుర్గంధం, అనారోగ్య సమస్యలు స్థానిక ప్రజలు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. మణికొండ పురపాలక సంఘ మాజీ వార్డు ప్రజాప్రతినిధుల సిఫారసుల మేరకు మున్సిపల్ అధికారులు లోపాయి కార ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించి బాధ్యులైన అధికారులు, కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారుల అనాలోచిత నిర్ణయాల వల్ల రాబోవు రోజులలో మణికొండ పరిధిలోని లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురవుతాయని తెలిపారు. ఇందుకు పరిష్కార మార్గంగా అపర్ణ జీవన్ నుంచి మర్రిచెట్టు శివాలయం వరకు బుల్కాపూర్ నాలాని పునర్ నిర్మించాలని అధికారులను కోరారు. సంబంధిత అధికారులు, హైడ్రా సత్వరమే పరిష్కార చర్యలు చేపట్టి ప్రజల ఇబ్బందులను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుంభగళ్ల ధనరాజ్, బొమ్ము ఉపేందర్ నాథ్ రెడ్డి, అందె లక్ష్మణరావు, శ్రీకాంత్, కిరణ్, ఆరిఫ్, సుమ నలిని, బాబురావు, బాలాజీ, బిందు, శ్రీధర్, దేవి ప్రియ తదితరులు పాల్గొన్నారు.

# వాజ్ పేయ్ సేవలు మరువలేనివి

వాస్తవం : అడ్డగూడూరు

భారతదేశ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయ్ శత జయంతి సందర్భంగా మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద గురువారం బిజెపి మండల పార్టీ అధ్యక్షులు నను బోతు సైదులు యాదవ్ ఆధ్వర్యంలో శత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాజ్‌పేయ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆయన సేవలను స్మరించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో కవిత్వాన్ని తీసుకొచ్చి శాంతి ధైర్యాన్ని సమ భాగాలు చూసిన అరుదైన నాయకుడని, కవిగా రాజనీతిజ్ఞుడు దేశ అభివృద్ధికి కొత్త బాటలు వేసిన దర్శినికుడు వాజపేయి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ కూరాకుల అరుణ, జాయింట్



కన్వీనర్ కూరాకుల వెంకటేశ్వర్ రావు, జిల్లా మాజీ కార్యదర్శి లింగాల శ్యాం సుందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు దేశబోయిన నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి లింగాల నరసింహ గౌడ్, వెల్దేవి బూత్ అధ్యక్షులు నిమ్మల రమేష్ గౌడ్, యాదగిరి పాల్గొన్నారు.






# ఎల్లయ్య చెరువు సుందరీకరణ కోసం కోట్ల రూపాయలతో పనులు

**మరో 50 ఏళ్ల పాటు నీటి సమస్య తలెత్తకుండా చూస్తున్నాం**

**పట్టణ ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటించాలి**

**బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి**

వాస్తవం : బాన్సువాడ

బాన్సువాడ పట్టణంలోని ఎల్లయ్య చెరువు సుందరీకరణకు సుమారు మూడు కోట్ల 14 లక్షలతో అమృత్ 2.0 కింద పనులు ప్రారంభించేందుకు గురువారం ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఎల్లయ్య చెరువు పునర్జీవనంతో టీచర్స్ కాలనీతో పాటు పట్టణవాసులకు ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండడంతో పాటు దుర్వాసన ప్రజా ఆరోగ్య పరిరక్షణలో భాగంగా పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాబోయే 50 ఏళ్ల వరకు బాన్సువాడకి నీటి సమస్య తలెత్త కుండా భారీ మొత్తంలో నీటి ట్యాంకులు నిర్మాణం కొనసాగుతున్నాయి అన్నారు ఎల్ల





య్య చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ లైటింగ్ చెట్ల కింద బెంచీలు ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణం అందించేందుకు ఈ పనులు ప్రారంభిస్తున్నట్టు తెలిపారు ఎల్లయ్య చెరువు పై రాజకీయం చేయవద్దని జనాభా పెరిగిన కొద్దీ స్థలం సరిపోకపోవడంతో రోడ్లపై ఇబ్బందులు తలెత్తకుండా పాత అంగడి బజార్ను ఎల్లయ్య చెరువుకు మార్చడం జరిగిందన్నారు వాస్తవానికి చెరువులో మట్టిని నింపి అంగడి సౌకర్యం కోసం ఏర్పాటు చేశామన్నారు ఎవరు కూడా కబ్జాలకు పాల్పడలేదన్నారు పలువురు అవగాహన లేక రాజకీయం చేస్తున్నారన్నారు ఏదైనా ఉంటే అందరం కలిసి ముందుకు సాగాలని ప్రజల బాగుకోసం పాటుపడాలన్నారు వార్డుల్లో చెత్తాచెదారం నిండకుండా మున్సిపల్ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని ఇంటింటికి వెళ్లి చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ వేయకుండా చూడాలన్నారు బాన్సువాడ పట్టణం లో మరో 500 ఇండ్లు నిర్మిస్తే అర్హులైన నిరుపేదలకి ఇళ్ల నిర్మాణం చేపట్టడం పూర్తవుతుందన్నారు. టీచర్స్ కాలనీ పరిసర ప్రాంతాల్లో మురికి నీరు దుర్వాసన తలెత్తకుండా అన్ని ఏర్పాట్లతో మురికి కాలువలు నిర్మాణం చేపట్టామని అలాగే అవసరమైన చోట్ల రహదారులు నిర్మించామని అన్నారు ఈ సందర్భంగా స్థానిక యువ నాయకుడు మహమ్మద్ గౌస్ ఎమ్మెల్యే తో పాటు నాయకులకు శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ నాయకులు ఎరవల కృష్ణారెడ్డి మోహన్ నాయక్ జంగం గంగాధర్ నార్ల సురేష్ మహమ్మద్ గౌస్, ఏజాజ్, నాగులగామ వెంకన్న, గుప్తా హకీమ్ నార్ల ఉదయ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సేవా మార్గంలో పయనించాలి

## బ్రదర్ పిల్లి సుందర్

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**వాస్తవం : అడ్డగూడూరు**

జీసస్ చూపిన సేవా మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని బ్రదర్ పిల్లి సుందర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని వెల్దేవి ప్రేయర్ పవర్ చర్చిలో బ్రదర్ పిల్లి సుందర్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా మోత్కూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్ర నాథ్ పాల్గొని మాట్లాడారు. ప్రజలందరూ ప్రేమ, సంతోషం, ఐక్యత కలిగి ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం బ్రదర్ పిల్లి సుందర్ మాట్లాడుతూ సుమారు 2వేల ఏళ్ల క్రితమే యేసు త్యాగం, ప్రేమ, కరుణలతో ప్రజలందరికీ ఒక మార్గం చూపారని తెలిపారు. తనకు హాని చేయడానికి వచ్చిన వారిని క్షమించడం, ఆయన క్షమాగుణానికి నిదర్శనమని అన్నారు. అనంతరం దైవజనులకు బట్టలు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాలలోని చర్చిలలో క్రిస్మస్ వేడుకలు అంత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిల్లి శ్రీకళ సుందర్, కొండంపేట మాజీ సర్పంచ్ ఇటికాల కుమారస్వామి, పిల్లి గంగయ్య, గోపాల్, రేఖల బిక్షం, ఆంజనేయులు, సంఘస్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వాస్తవం: వేములవాడ**

వేములవాడ రూరల్ మండలం బాలరాజ్ పల్లి, వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ లోని చర్చి ప్రార్థన మందిరంలో గురువారం నిర్వహించిన క్రిష్మస్ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ , వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.కేక్ కట్ చేసి క్రిష్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.శాంతి సందేశ ప్రబోచనలు యేసు ప్రభు లోకరక్షకుడని ఆది శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, చర్చి పాస్టర్లు, క్రైస్తవ సోదరీ సోదరులు పాల్గొన్నారు.

# శాంతి సందేశమిచ్చిన యుగకర్త యేసు క్రీస్తు

## శాత్రాజ్ పల్లి గ్రామంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

## బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం ఇంట్లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మనోహర్ రెడ్డి



**వాస్తవం : వేములవాడ**

సర్వ మానవాళికి శాంతి సందేశాన్ని ఇచ్చిన యుగకర్త ఏసుక్రీస్తు అని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి అన్నారు. వేములవాడ అర్బన్ శాత్రాజ్ పల్లి గ్రామంలో వేములవాడ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడిసె సదానందం ఇంట్లో గురువారం జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఏనుగు మనోహర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి, పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.... యేసుక్రీస్తు భూమిపై అవతరించిన రోజును క్రిస్మస్ దినంగా జరుపుకోవడం సంతోషకరమని అన్నారు. అనంతరం ఏనుగు మనోహర్ రెడ్డిని గుడిసె సదానందం దంపతులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ 1,2వ వార్డు అధ్యక్షులు నల్ల సతీష్ రెడ్డి, గుడిసె అనిల్ కుమార్, ఐత వెంకటేశం, రాజిరెడ్డి ,సాయి, బాబు, వెంకటేష్, ప్రకాష్,శ్రీకాంత్, అక్షయ్,అభిలాష్, పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు



**వాస్తవం : కాటారం**

కాటారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు.దామెరకుంట%–%మానేరు వాగుపై వంతెన నిర్మాణానికి రూ.203 కోట్ల నిధులు, కాటారం రోడ్డు నుంచి సబ్‌స్టేషన్‌పల్లి– దుబ్బగూడెం రోడ్డు నిర్మాణానికి రూ.3 కోట్లు, సుబ్బయ్యపల్లి నుంచి ప్రతాపగిరి వరకు రోడ్డు అభివృద్ధికి రూ.3.50 కోట్ల నిధులు మంజూరు చేయించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కాటారం మండలాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్న మంత్రి శ్రీధర్ బాబు మండల ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో కూడా కాటారం మండల అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రిస్మస్ సందర్భంగా కేక్ మరియు డ్రెస్‌లను అందజేసిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**వాస్తవం : మాడుగులపల్లి**

మాడుగులపల్లి మండలం తోపుచర్ల గ్రామంలో గురువారం క్రిస్మస్ పండుగ సందర్భంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గ్రామంలో ఉన్న మూడు చర్చిలకు క్రిస్మస్ కేక్ పాస్టర్లకు డ్రెస్‌లను పంపించడం జరిగింది కేక్ మరియు డ్రెస్ లను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గౌని నిరంజన్, కట్ట శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ మంగ యాదయ్య, నన్నేబోయిన లింగయ్య యాదవ్,సామ రాజు,ఎస్ కె సర్దార్, మంగ అంజి, రషీద్, ఖలీల్, బైరెడ్డి శేఖర్, కనకయ్య, మంగ శీను, అశోక్, జనార్ధన్, పాల్వాయి శ్రీను, నన్నే బోయిన శ్రీను, ఎరెడ్ల చంద్రారెడ్డి, కిన్నెర శ్రావణ్,వల్లపు దాస్ దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**వాస్తవం : మాడుగులపల్లి**

మండల కేంద్రంలోని తోపుచర్ల గ్రామంలో గురువారం నాడు95 సంవత్సరాల ఎస్.కె హుస్సేన్ బీ అనారోగ్యంతో మరణించింది. ఎస్.కె హుస్సేన్ బీ కుటుంబాన్ని పరామర్శించినా గ్రామ కాంగ్రెస్ నాయకులు మృతదేహానికి నివాళులు అర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని అలాగే కుటుంబాన్ని కి ధైర్యం చెప్పారు. నన్నెబోయిన లింగయ్య యాదవ్ తన వంతు సాయంగా 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గౌని నిరంజన్, కట్ట శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ మంగ యాదయ్య, నన్నేబోయిన లింగయ్య యాదవ్, సామ రాజు, ఎస్ కె సర్దార్, మంగ అంజి, రషీద్, ఖలీల్, బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, అశోక్, ఎరెడ్ల చంద్రారెడ్డి, వల్లెపు బిక్షం, రామకృష్ణ, శంకర్, జనార్ధన్, మంగ శీను, నన్నే బోయిన శీను కిన్నెర శ్రవణ్ పాల్వాయి శీను తదితరులు పాల్గొన్నారు.


కావలెను

నీతిని వీడకుండా
నిజాన్ని కప్పిపుచ్చకుండా
స్వామి చేయకుండా
ఉన్నది ఉన్నట్లుగా రాస్తూ
అనతికాలంలోనే
అశేష పాఠకాదరణ పొంది

రిపోర్టర్లు
జిల్లా ప్రతినిధులు

నిఖార్సయిన జర్నలిజానికి ప్రతీక
స్వతంత్ర పాత్రికేయానికి చిరునామాగా
నిలిచిన వాస్తవం డిజిటల్ మీడియాకు
రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో
పాత్రికేయులు కావలెను

కె.ఆర్
ప్రధాన
సంపాదకులు
9618616110

# మియాపూర్ కల్వరి టెంపుల్‌లో ఘనంగా ముగిసిన క్రిస్మస్ వేడుకలు

వాస్తవం : శేర్లింగంపల్లి

శేరిలింగంపల్లి నియోజక వర్గం పరిధిలోని మియాపూర్ ప్రాంతంలో గల కల్వరి టెంపుల్ లో 2025 డిసెంబర్ 25వ తేదీ కల్వరి టెంపుల్ ఏసుక్రీస్తు క్రిస్మస్ వేడుక లు అత్యంత ఘనంగా జరుపుకున్నారు. ఈ క్రిస్మస్ వేడుక లకు ఆంధ్ర ప్రదేశ్,తెలంగాణ రాష్ట్రం లోని 33 జిల్లాల చెందిన క్రైస్తవ సోదర సోదరీమణులు లక్షలాదిమంది తరలివ చ్చి ఏసుప్రభు బోధనలను స్మరించుకుం టూ ఏసుప్రభు జన్మదినాన్ని పురస్కరిం చుకొని కల్వరి టెం పుల్ లో నిర్వహించిన సభను ఉద్దేశించి సతీష్ కుమార్ క్రైస్తవ సోదరులకు సోదరీమణులకు ముందుగా క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజే శారు.ఈ సందర్భంగా ఏసుప్రభును ఉద్దేశించి వచ్చిన వేలాది మంది క్రైస్తవ సోదర సోదరీమణులకు వారు బైబిల్ లో తెలియపరచి న అనేక అంశములను తూచ తప్పనిసరిగా ప్రతి ఒక్క రూ కుటుంబ సభ్యులంద రూ పాటించిన ట్లయితే ఆ యురారో గ్యాలతో పాటు అష్టైశ్వర్యాలు ఏడాది పొటున ఆనందం తో జీవిస్తారని తెలిపారు. మియాపూర్ ఓల్డ్ ఆఫీస్ పెట్ చెరువలో నిర్మించబడిన కల్వరి టెంపుల్ లో మొదటి ప్రార్థన నుండి ఈరోజు వరకు ప్రతి ఏడాది వస్తున్న క్రైస్త వ సోదరుల సంఖ్య లక్షల్లో పెరిగిపోతుం డడం ప్రభు దయ కరుణ అన్ని మెండుగా ఉండడంతో



నే రాష్ట్రంలో ఎన్ని చర్చిలు ఉన్నప్పటికీ కల్వరి టెంపుల్ ప్రథమ స్థానంలో రానుందని చెప్పడంలో ఎలాంటి స ందేహం లేదని సతీష్ కుమార్ క్రైస్తవుల కు బోధించా రు. హ్యాపీ క్రిస్మస్ పండుగ వస్తుందంటేనే లక్షల్లో కేక్లను ఆర్డర్లుగా తెప్పించడం ఎక్కడికి వచ్చిన క్రైస్తవ సోదరులే కాకుండా ప్రతి ఒక్కరిని అభిమానంగా భావించి కేక్ తో పాటు క్యాలెండర్ డైరీ వంటివి వారికి అందజేసి మరిం త భక్తులు అధికమయ్యేలా ప్రతి వారి కృషి ఉండాలని ఆ ఏసుప్రభు వారికి మంచి ఆలోచన ఇచ్చి ముందు న డిపించ వలసిందిగా క్రైస్తవులకు బోధనలో విష యాల ను సైతం తెలియజేశారు.ఈ కార్య క్రమంలో కల్వరి టెంపుల్ నిర్వహణఅధి కారి జయరాజ్ సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

# కాటారం బాలుర గిరిజన గురుకుల జూనియర్ అసిస్టెంట్ హఠాన్మరణం

వాస్తవం : కాటారం



కాటారం మండలంలోని తెలంగాణ గిరిజన గురుకు ల కళాశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వ హిస్తున్న జక్కు వీరయ్య హఠాన్మరణం చెందారు. నిన్న సాయంత్రం ఆకస్మి కంగా అస్వస్థతకు గురైన ఆయనను కుటుంబ సభ్యు లు హన్మకొండ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొం దుతూ ఆయన మృతి చెందారు.వీరయ్య తన ఉద్యో గ జీవితాన్ని ఏపీఆర్ఎస్ సొసైటీలో ప్రారంభించి, అ నంతరం తెలంగాణ గిరిజన గురుకుల విద్యాసంస్థకు బదిలీ అయ్యారు. సుదీర్ఘకాలంగా నిబద్ధతతో సేవలం దిస్తూ సహచరులు, విద్యార్థుల మ న్ననలు పొందారు. స్నేహశీలి స్వభావంతో, అవసర మైన వారికి సహాయ సహకారాలు అందిస్తూ అందరి ఆదరణకు పాత్రుల య్యారు.వీరయ్య అకాల మరణ వార్త తెలుసుకున్న కళాశాల ప్రిన్సిపాల్ మాధవి, సహ చర ఉద్యోగులు, విద్యార్థులు మరియు స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని పలువురు నివాళులు అర్పించారు.

# అభివృద్ధి జీర్ణించుకోలేక పుట్ట మధు ఆరోపణలు

## కాటారం కాంగ్రెస్ నేతలు

వాస్తవం : కాటారం

కాటారం మండలంలో జరిగిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, అభివృద్ధిని చూసి ఓర్వలేక పుట్ట మధు మతిభ్రమించిన వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. నీతి, నిజాయితీకి ప్రతీకగా నిలిచిన మంత్రి శ్రీధర్,బాబు శీను బాబుపై అనవసర ఆరోపణలు చేయడం సరికాదని పేర్కొన్నారు.గత ప్రభు త్వ హయాంలో ఇసుక మాఫియా, కమిషన్ల రాజకీయా లు నడిచాయని, నాణ్యతలేని చెక్‌డ్యాంల నిర్మాణాల వల్ల ప్రభుత్వానికి వేల కోట్ల నష్టం వాటిల్లిందని ఆరోపించా రు. అలాంటి వారే నేడు చెక్‌డ్యాంల నాణ్యతపై మాట్లా డడం విడ్డూరమని వ్యాఖ్యానించారు. సరైన పునాది లేకుండా నిర్మించిన చెక్‌డ్యాంలు కూలిపోవడానికి అదే కారణమని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ 70 ఏళ్ల పాలనలో నిర్మించిన ప్రధాన ప్రాజెక్టుల్లో ఏ ఒక్కటి కూడా కూలిపో లేదని, కానీ గత 10 ఏళ్ల పాలనలో నిర్మించిన ప్రాజెక్టు లు, వంతెనలు, చెక్‌డ్యాంలు కూలిపోతున్నాయని అన్నా రు. మంథని ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారని స్పష్టం



చేశారు.బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును రాజకీయ ప్ర యోజనాల కోసం వాడుకోవడం సరికాదని, ఆయన బో ధించినది పోరాటమని, అసభ్యకరమైన భాష కాదని కా ంగ్రెస్ నేతలు అన్నారు. అవినీతి ఆరోపణలు చేసే ముం దు గత పాలకులు తమ ఆస్తులు, సంపాదనపై సమాధా నం చెప్పాలని డిమాండ్ చేశారు.ఐదుసార్లు ప్రజల ఆశీ ర్వాదంతో గెలిచిన శ్రీధర్ బాబుపై ఆరోపణలు చేయడం ప్రజలు నమ్మరని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# శ్రీ భీమేశ్వర స్వామిని దర్శించుకున్న వరంగల్ ఎమ్మెల్సీ




వాస్తవం : వేములవాడ

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానాని కి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామిని వ రంగల్ ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య గురువారం దర్శి ంచుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భ ంగా స్వామికి కోడె మొక్కులు చెల్లించుకున్నారు.ఆల యానికి రాగానే ఆలయ ముఖ్య కార్యాచరణ అధికారి ఎల్ రమాదేవి ఎమ్మెల్సీ ని మర్యాదపూర్వకంగా కలిశా రు. అనంతరం ఆలయ మండపంలో ఆలయ అర్చకు లు, వేద పండితులు స్వామివారి ఆశీర్వచనం అందజే శారు.ఈ సందర్భంగా ఆలయ పర్యవేక్షకులు శ్రీనివా స్ శర్మ స్వామివారి శేష వస్త్రం లడ్డు ప్రసాదాన్ని ఎ మ్మెల్సీ కి అందజేశారు.

# ఏసు ప్రభువు బోధనలు ప్రపంచానికి మార్గం

## సీఎం రేవంత్ రెడ్డి క్రిస్మస్ కానుక పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ

క్రిస్మస్ పండగను పురస్కరించుకొని పెద్దపల్లి పట్టణ కేం ద్రంలో ప్రగతినగర్ ఇండియా మిషన్ స్కూల్ వద్ద గల బేతేల్ ప్రార్థన మందిరం, శాంతినగర్ కెనాల్ కాలువ వద్ద గల న్యూ బిలివర్ ప్రార్థన మందిరం, కవునేంట్ ప్రార్థన మందిరం, అమర్ నగర్ లోని కలవేరి ప్రార్థన మందిరం పట్టణంలోని మొగల్పుర ప్రాంతంలోని సి.ఎ స్.ఐ ప్రార్థన మందిరాలలో,సుల్తానాబాద్ పట్టణంలోని బేతేల్ గ్లోబల్ చర్చిలో జరిగినటువంటి క్రిస్మస్ వేడుకల్లో



పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీమణులంద రికీ క్రిస్మస్,నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ప్ర తి వ్యక్తి సన్మార్గంలో భక్తి భావనతో ప్రార్థనలు చేయాలని సూచించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజ యరమణ రావు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ప్రత్యేకం వా టిని ప్రతి ఒక్కరూ ఆదర్శప్రాయంగా ఆచరించాలని సూ చించారు. పరస్పర సహకారం,సహనం,సోదరభావంతో జీవించడమే క్రిస్మస్ పండుగ సందేశమని తెలిపారు.ఈ పండుగను క్రైస్తవులు కుటుంబ సభ్యులతో కలిసి ఆనం దంగా,ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆకా ంక్షించారు.సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఐక్యతతో కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 7,000 చర్చిలకు పండు గ ఖర్చుల నిమిత్తం మొత్తం 33 కోట్ల రూపాయలను కే టాయించినట్లు తెలిపారు. ప్రతి చర్చికి 30 వేల రూపా యల చొప్పున నిధులను మంజూరు చేయడం జరిగిం దని అని అన్నారు.ఈ కార్యక్రమంలో క్రైస్తవ మత పెద్ద లు, క్రైస్తవ సోదర సోదరీమణులు, స్థానిక నాయకులు ,కాంగ్రెస్ పార్టీనాయకులు,మాజీ కౌన్సిలర్లు,పాల్గొన్నారు.

## మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా తొంటి మధూకర్



వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ

జూలపల్లి ఉపసర్పంచుల ఫోరం మండల అధ్యక్షు డిగా చీమలపేట గ్రామ ఉపసర్పంచ్ తొంటి మధూ కర్ ఏకగ్రీవంగా ఎన్ని కయ్యారు. గౌరవ అధ్యక్షు లుగా కోనరావుపేట ఉపస ర్పంచ్ కత్తెర్ల రాజమల్లు, ఉపాధ్యక్షులుగా కాచాపూర్ ఉప సర్పంచ్ దాడి మనో హర్, వడ్కాపూర్ ఉప సర్పంచ్ మొగురం రాజేశం, జనరల్ సెక్రెటరీగా కీచులాట పల్లె ఉపసర్పంచ్ కొ మ్ము అనూష, సభ్యులుగా పెద్దపూర్ ఉపసర్పంచ్ జె ల్ల కనుకయ్య ,బాలరాజుపల్లె ఉపసర్పంచ్ హరికిషన్, వెంకట్రావుపల్లె ఉపసర్పంచ్ పర్లపల్లి రవి,మండల స మగ్ర అభివృద్ధి,గ్రామాల పురోభివృద్ధి, ప్రజల సంక్షే మం మంచి పరిపాలన సాధ్యమయ్యే విధంగా సమిష్టి కృషిని మరింత బలోపేతం చేయాలనే సదుద్దేశంతో మండల ఉపసర్పంచులు ఫోరం సభ్యులు నిర్ణయించు కుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సంద ర్భంగా తొంటి మధూకర్ మాట్లాడుతూ నాపై నమ్మ కంతో ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడిగా ఎన్నికైనందున బాధ్యత మరింత పెరిగిందని, అందరి సహకారంతో మండల పరిధిలోని గ్రామాలు అభివృద్ధి పథంలో నడిపించడానికి ఎమ్మెల్యే చింతకుంట విజ య రమణారావు సహాయ సహకారంతో మండల గ్రా మాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## బోడుప్పల్ ఘనంగా మాజీ ప్రధాని అటల్ బిహారి వాజపేయి 100వ జన్మదిన వేడుకలు



వాస్తవం : మేడిపల్లి

మాజీ ప్రధానమంత్రి భారత రత్న అటల్ బిహారి వాజ్‌పేయి 100వ జన్మదిన సందర్భంగా బొడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో రెడ్ క్రాస్ బ్లడ్ సంస్థ ద్వారా ఈస్ట్ జోన్ ప్రధాన కార్యదర్శి బజారు కిరణ్ గౌడ్ ఆ ధ్వర్యంలో రక్త దాన శిబిరం గురువారం బొడుప్పల్ బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మేడ్చల్ బిజెపి ఏనుగు సుదర్శన్ రెడ్డి, ఈస్ట్ జోన్ అధ్యక్షులు ఏర్పుల మహేష్, వెస్ట్ జోన్ అధ్యక్షులు తలారి రవి, మాజీ కార్పొరేటర్ సామల పవన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌని శ్రీనివాస్, పాల్గొన్నారు.ఈ సందర్భం గా మాట్లాడుతూ నిస్వార్థ నాయకత్వం, భారతదేశాని కి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిన నాయకుడని బిజెపి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు భారతదేశాన్ని అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పద్మరెడ్డి, సీనియర్ నా యకులు ఏనుగుల లక్ష్మయ్య, కూరపటి విజయ్ కు మార్, రాసాల నర్సింగ్ రావు, సిల్వేరు శంకర్ ,ప్రగ తి, సంధ్య రెడ్డి, లీలావతి, రాధిక,దాసరి మహేష్, గు రునాథ్, ప్రధాన కార్యదర్శులు బానుగంటి వేణు గో పాల్, తుపత్ ఆనంద్, దొంతి నవీన్,ఉపాధక్షులు గం డిపల్లి రాజు, శరత్ చంద్ర రెడ్డి , కార్యదర్శి రాజీ రె డ్డి,కాంతారెడ్డి,రచమల్ల చంద్ర శేఖర్, మురళీధర్ రా వు,వేణు గోపాల్,తిరుమల,బజ్జూరిశ్రీనివాస్‌పాల్గొన్నారు.

# పనితీరు నచ్చి కాంగ్రెస్‌లో చేరికలు

వాస్తవం : వలిగొండ

ప్రజాపాలన పనితీరు నచ్చి నూతన వార్డు మెంబర్లు స్వచ్ఛందంగా కాంగ్రెస్ లో చేరుతున్నారని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం భువనగిరిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ంలో వలిగొండ మండలం దాసిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బిజెపి గ్రామశాఖ అధ్యక్షుడు దంతూరి పరమేష్ గౌడ్, నూతనంగా ఎన్నుకోబడిన బిజెపి వార్డు మెంబర్లు దంతూరి జ్యోతి పరమేష్, కోనపురి అనురాధ లింగస్వా మి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారికి కండువాలు క ప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ పేదల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు. బాలగోని నరసింహ గౌడ్ రాపోలు మల్లేశం, రాపోలు మంజుల సునీల్, ప్ర



ముఖ పారిశ్రామికవేత బాలగోని లక్ష్మీనారాయణ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాపోలు సుదర్శన్, ఫా లోజు రాజయ్య, గోద అచ్చయ్య గౌడ్, దేవరపల్లి భూపా ల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కాటం గ ణేష్ గౌడ్, దాసరి శ్రీనివాస్, పులగం అంజిరెడ్డి, రాపో లు ఎల్లయ్య, దంతూరి దుర్గయ్య గౌడ్, దంతూరి మల్ల య్య గౌడ్, రాపోలు విష్ణువర్ధన్, రాపోలు అనిల్ తదిత రులు పాల్గొన్నారు.

# వెలువర్తి యూత్ అసోసియేషన్ అధ్యక్షునిగా కూచిమల్ల సుధాకర్

వాస్తవం : వలిగొండ

మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో వెలువర్తి యూ త్ అసోసియేషన్ అధ్యక్షునిగా కూచిమల్ల సుధాకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలో కులాలకు, మ తాలకు అతీతంగా గ్రామ యువత, పెద్దల ఆధ్వర్యంలో తెలంగాణ క్రీడా ప్రాంగణంలో వెల్వర్తి యూత్ అసోసి యేషన్ అధ్యక్షునిగా కూచిమల్ల సుధాకర్ ను గురువా రం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భ ంగా నూతన అధ్యక్షులు సుధాకర్ మాట్లాడుతూ గ్రౌండ్ అభివృద్ధి, యువత కోసం గ్రంథాలయం, క్రీడాకారుల కోసం భవనం ఏర్పాటు చేసే విధంగా గ్రామ సర్పంచ్ వార్డు మెంబర్లను, పెద్దలను, యువతని అందరిని కలు పుకొని ముందుకు పోతానని అన్నారు. ఈ కార్యక్రమం లో యూత్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఉక్కుర్తి లక్ష్మణ్, గ్రామ సర్పంచ్ చెముడాల అనిత నర్సింగ్ యా దవ్, ఉప సర్పంచ్ బూడిద నాగరాజు, వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి, బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్మూరి రాములు, యూత్ అ



సోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగిళ్ల యాదగిరి, మల్ల ం నరేష్, నాగిల్ల రాము, ఉపాధ్యక్షులు ఎండి పాషా, చె వ్వ పవన్, సూరబోయిన దయాకర్, ప్రధాన కార్యదర్శి లు బోదాసు రాజు, బుంగమట్ల కృష్ణ, కూచిమల్ల నాగే ష్, కార్యదర్శి బద్దుల ప్రశాంత్, కోశాధికారి మల్లం సా యి, శ్రీ వెంకటేశ్వర దేవాలయ కమిటీ అధ్యక్షులు గంజి అశోక్, కాసుల పెద్దులు కడవెరి యాదగిరి, గ్రామ పె ద్దలు, యూత్ అసోసియేషన్ సభ్యులు, యువకులు తది తరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం సర్వమత సమ్మేళనానికి ప్రాధాన్యత

## క్రిస్మస్ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వాస్తవం : చందుర్తి

ప్రజా ప్రభుత్వం సర్వమత సమ్మేళనానికి ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.చందుర్తి మండల కేంద్రంతో పాటు మూడపల్లి, ఎన్గల్ గ్రామాల్లో గురువారం నిర్వ హించే క్రిస్మస్ వేడుకల్లో ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథ లుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ..... సాటి మనుషుల మధ్య ప్రేమ, సమా జ శాంతి ఏసుక్రీస్తు మానవాళికి అందించిన గొప్ప బో ధన అన్నారు.ప్రజా ప్రభుత్వం సర్వ మతాలను సమా నంగా గౌరవిస్తూ, సర్వమత సమ్మేళనానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు.పేదల సంక్షేమమే పరమావధిగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందన్నారు.గత 40 సంవత్సరాలుగా తాను క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం జరుగుతుందని తె లిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అన్ని వర్గా ల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. మొన్నటి రోజున హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో



రాష్ట్ర ప్రభుత్వం తరుపున క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు తెలిపారు. చర్చి పాస్టర్ లు సమసమాజ స్థాపనకు కృషి చేయాలని,ప్రార్థన మందిరాలకు వచ్చే వారికి ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురా వాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పాటు పడుతుందని తెలిపారు.మూడపల్లి గ్రా మంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం నిధులు మ ంజూరు చేసానని భావనన్ని పూర్తి చేయాలని సూచిం చారు.ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు, చర్చి ఫాస్టర్ లు, క్రై స్తవ సోదరిసోదరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కృషిచేయాలి

**ముదిరాజు సంఘం అధ్యక్షులు పేరుమాండ్ల అంజయ్య,మాజీ అధ్యక్షులు దండు శ్రీనివాస్, జెల్ల సత్తయ్య**

**స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన ముదిరాజులు**



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు గ్రామాల అభివృద్ధికి కృషిచేయాలని ఎల్లారెడ్డిపేట ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు పెరుమాండ్ల అంజయ్య, జిల్లా మాజీఅధ్యక్షుడు రణవేణి లక్ష్మణ్ , ముఖ్య అతిథులుగా జెల్ల సత్తయ్య,మాజీ అధ్యక్షులు దండు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పర్శ సత్తయ్య పిట్ల మోహన్, కోశాధికారి బాలనర్సు,బోయిన మహాదేవ్ హాజరయ్యారు. ముదిరాజ్ ఆత్మగౌరవం కాపాడే విధంగా సర్పంచులు ఉప సర్పంచ్లుగా, వార్డు మెంబర్లుగా మండలంలో ఎక్కువ స్థానాలు కైవసం చేసుకున్నందుకు చాలా గౌరవప్రదంగా ఉందన్నారు. ఇదేవిధంగా ముదిరాజుల జాతి అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ఎల్లారెడ్డిపేట ముదిరాజ్ సంక్షేమం సంఘం ఆధ్వర్యంలో ఎన్నిక ల్లో గెలిచిన సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వార్డు స భ్యులకు గౌరవంగా సన్మాన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గ్రా మంలో మౌలిక వసతుల సమస్యల పరి ష్కారంపై దృష్టిసారించాలన్నారు. కార్యక్రమంలో అగ్రహారం సర్పంచ్, మామిళ్ళ కిషన్, పోతిరెడ్డిపల్లి చెన్నమనేని మౌనిక, ఉపసర్పంచ్ జెల్ల ప్రశాంత్, తిమ్మాపూర్ ఉపసర్పంచ్ జజ్జరి దేవేందర్, గుండారం ఉపసర్పంచ్ జెట్టి కిషన్ వార్డు మెంబర్లుగా ఇరు గ్రామాల నుండి దుమాల వార్డు మెంబర్లుగా పేరుమాండ్ల పద్మ నిమ్మల బాబు, రేండ్ల సత్తవ్వ అక్క పల్లికి చెందిన లక్ష్మీ, తిమ్మాపూర్ నుండి కొలకాని రాజేశ్వరి, చాట్ల సునంద, నరసవ్వ, వినోద, అబ్బెన గోపాల్, కనిమేని ప్రకాష్, గుండారం జట్టి మానస, సింగారం గ్రామానికి చెందిన ఇమ్మడి రామచంద్రం, రాజన్నపేట దర్శనాల కవిత, అగ్రహారం మామిండ్ల కనకయ్య, వెంకటాపూర్ నుండి దుర్గం వజ్రవ్వ, కంకణాల ఆనంద్, పోతిరెడ్డిపల్లి నుండి కనకట్ల సతీష్ కనకట్ల రజిత,, అంబటి అనిత, నారాయణపురం నుండి జెల్ల రవి జల్ల గణేష్ వార్డు సభ్యులుగా ఎన్నికైనందుకు వారిని గౌరవప్రదంగా ముదిరాజు సంఘ సభ్యులు సన్మానం చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా అన్ని గ్రామాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు, కోశాధికారులు పాల్గొన్నారు.

# భీమేశ్వర స్వామిని దర్శించుకున్న బీహార్ డీఐజీ పోరిక సుధీర్ కుమార్




వాస్తవం : వేములవాడ ఆర్ సి ఇంచార్జ్

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారిని బీహార్ రాష్ట్ర డీఐజీ శ్రీ పోరిక సుధీర్ కుమార్ కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పర్యవేక్షకులు రాజేందర్ డీఐజీ కి శేష వస్త్రం కప్పి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

# గ్రంథాలయంను సద్వినియోగం చేసుకోవాలి



సింగారం గ్రామ నూతన పాలకవర్గానికి సన్మానం

వాస్తవం : ఎల్లారెడ్డి పేట

సింగారం గ్రామంలో ప్రజలు గ్రంథాలయంను సద్వినియోగం చేసుకోవాలని, గ్రంథాలయం అభివృద్ధికి, గ్రామాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని సింగారం గ్రామ సర్పంచ్ శ్రీమతి ముత్యాల ప్రమీల బాలరాజు గారన్నారు.గురువారం రోజున సింగారం గ్రామంలో " సింగారం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నిక కాబడిన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యుల పాలకవర్గాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈసందర్భంగా సింగారం గ్రామ సర్పంచ్ ప్రమీలబాలరాజు మాట్లాడుతూ ప్రజలు గ్రంథాలయంను ఉపయోగించుకోవాలనీ , యువత పోటీ పరీక్షలకు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈకార్యక్రమంలో సింగారం సర్పంచ్ ప్రమీలబాలరాజు, ఉపసర్పంచ్ గనగోని ధర్మాగౌడ్, వార్డుల సభ్యులు రామచంద్రం, అంజయ్య, బంటీ,మేఘన, మానస, భవానీ, సింగారం స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు కోల నారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి షేక్ ఉస్మాన్, ఉపాధ్యక్షులు డా. వాసరవేణి పర్శరాములు, ముత్యాల బాలరాజు,గ్రంథాలయం ఇంచార్జ్ గొరిటం శ్రీనివాస్, సంస్థ సభ్యులు గనగోని మల్లేశం, షేక్ గఫార్,పుటకుల్ల అంజయ్య, షేక్ మహబూబ్ ,ముష్కం దేవయ్య, కస్తూరి అశోక్, గనగోని తిరుపతి, ఎల్లం, జి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అహ్మదీపూర్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మాదాసు శ్రీనివాస్**

**అన్ని మతాలకు సమప్రాధాన్యత ఇస్తూ క్రిస్టియన్ల సంక్షేమానికి కృషి చేసిన మాజీ సీఎం కేసీఆర్**

**క్రిస్మస్ వేడుకలను క్రిస్టియన్లు సుఖ సంతోషాలతో జరుపుకోవాలి**



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

అన్ని మతాలకు సమప్రాధాన్యత ఇస్తూ క్రిస్టియన్ల సంక్షేమానికి కృషి చేసిన వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మాదాసు శ్రీనివాస్ అహ్మదీపూర్ గ్రామంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... క్రీస్తు బోదనలకు అనుగుణంగా ప్రజలు అందరు శాంతి మార్గంలో నడవాలని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ పాలనలో ప్రజలు అందరు సంతోషంగా ఉన్నారని తెలిపారు. గత కేసీఆర్ ప్రభుత్వం అన్ని మతాలకు సమప్రాధాన్యత ఇచ్చిందని అన్నారు. క్రిస్మస్ వేడుకలను క్రిస్టియన్లు సుఖ సంతోషాలతో జరుపుకోవాలి కోరారు. చర్చిలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేసిన విషయాన్ని గుర్తు చేశారు .అందరూ సర్వ మతాల ప్రజలు ఆరోగ్యం గా ఉండేలా ప్రార్థనలు చేయాలని ఈ సందర్భంగా కాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మద్ది రాజిరెడ్డి, సర్పంచ్ బ్యాగారి ప్రబకార్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నిజామోద్దీన్, ఉప సర్పంచ్ గోపాల్ రెడ్డి, ఫాస్టర్ టైటాస్ రెడ్డి,సంపత్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, స్వామి, రాములు, పోచయ్య తదితరులు ఉన్నారు.

# నూతన సంవత్సర క్యాలెండర్‌ని ఆవిష్కరించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే

వాస్తవం : జూబ్లీహిల్స్

తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసుఫ్ గూడా జవహర్ నగర్ లోని శ్రీ సాయి బాబా దేవాలయంలో సాయిబాబా కమిటీ ట్రస్ట్ సభ్యుల ఆహ్వానం మేరకు గురువారం సాయిబాబా ఆలయానికి వచ్చి బాబా ఆశీర్వాదం తీసుకున్నారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్. సాయిబాబా ట్రస్ట్ సభ్యులు ఆలయ అర్చకుల చే ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ కి శాలువాతో ఘన సన్మానం చేసి బాబా ప్రసాదం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే వి. నవీన్ యా దవ్ చేతుల మీదుగా నూతన సంవత్సరం(202



6) క్యాలెండర్ ఆవిష్కరింప చేశారు శ్రీ షిర్డీ సాయి ద్వారకమై ట్రస్ట్ సభ్యులు. ఈ కార్యక్రమంలో శ్రీ షిరిడి సాయి ద్వారకమై ట్రస్ట్ సభ్యులు సి.బాల ప్రకాష్,గోలి మల్లారెడ్డి, బరిగెల జ్ఞానేశ్వర్ శివకుమార్, భాగ్యలక్ష్మి, రజిని,హేమ, లక్ష్మీ కిషోర్ తో పాటు భక్తులు పాల్గొన్నారు.